# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు 'ప్రజాభూమి' దసరా శుభాకాంక్షలు

విజయదశమి సందర్భంగా ఆదివారం ప్రజాభూమి సంచిక .వెలువడదు. పునర్దర్శనం మంగళవారం


సంపుటి:02 సంచిక:59 శనివారం అక్టోబర్ 12, 2024 పేజీలు :10 వెల:రూ 5/-

published from Ananthapuramu, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana


## మహిషాసురమర్ధినీ అలంకారంలో దుర్గమ్మ కటాక్షం



ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజైన నేడు దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు. అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్ర రూపమని పండితులు చెప్పారు.

జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది.అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమిర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం.

## జపాన్ సంస్థకు నోబెల్ శాంతి బహుమతి !




ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన నోబెల్ శాంతి బహుమతిని ఈ సారి జపాన్‌కు చెందిన నిహాన్ హిదాన్‌క్యో అనే సంస్థకు ప్రకటించారు. ప్రపంచానికి అణుబాంబుల వల్ల ఎంతో ముప్పు ఉందని..అందుకే అణు అయుధాలులేకుండా చేసేందుకు ఈ సంస్థ ప్రచారం చేస్తోంది. జపాన్ పై రెండో ప్రపంచ యుద్ధ సమయంలో అణుయుద్ధాలు జరిగాయి. వాటిబారిన పడిన వారు ఇప్పటికీ సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటి బాధితులకు ఈ సంస్థ ఎన్నో సేవలు చేస్తోంది. ఆ సేవలను గుర్తించచిన నోబెల్ కమిటీ శాంతి బహుమతిని ఈ ఏడాది నిహాన్ సంస్థకు ప్రకటించాలని నిర్ణయించింది.

## టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా నోయెల్ టాటా



టాటా ట్రస్ట్స్ కొత్త ఛైర్మన్‌గా నోయెల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా మరణానంతరం ఈ బాధ్యతను నోయల్ టాటాకు అప్పగించారు. 1991లో రతన్ టాటాకు టాటా గ్రూప్ బాధ్యతలు అప్పగించారు. అప్పుడే ఆయన టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి చేపట్టారు. 86 ఏళ్ల వయసున్న రతన్ టాటా, తన మరణించే వరకు ఆ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. రతన్ టాటా రెండు రోజుల క్రితం, అనారోగ్యంతో ముంబైలోని ఓ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. అక్టోబర్ 10న, ముంబైలో, ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. దేశ, విదేశీ ప్రజలు, ప్రముఖల అశ్రునయాల మధ్య ఆయన శాశ్వతంగా ఈ లోకాన్ని విడిచిపెట్టారు.

## ఏపీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్



-కియా షోరూమ్ ప్రారంభోత్సవంలో మంత్రి నారా లోకేశ్ -ఆసక్తికర వ్యాఖ్యలు

రాష్ట్రం నుంచి తరలి వెళ్లిన పెట్టుబడులను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటామన్న మంత్రి

-జగన్ జిల్లాల పర్యటనకు వెళితే చట్ట ప్రకారం అనుమతి ఇస్తామని వెల్లడి

-శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

## పేదల సొంతింటి కల నెరవేరుస్తాం



ఇళ్లు లేని పేదలకు శాశ్వత గృహాలు

వైసీపీ పాలనలో అన్నీ అవకతవకలే

రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు

ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోంది


జర్నలిస్టులందరికీ మేలు చేస్తాం

ఒకే రోజు 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత చంద్రబాబుది

మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోపిడీ చేసింది

కూటమి పాలనలో రాష్ట్రానికి పెట్టుబడిదారులు క్యూ కడుతున్నారు

కొలుసు పార్థసారథి



## మరో తుఫాను ముప్పు

### – నాలుగురోజులు అతి భారీ వర్షాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి : మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. దక్షిణ బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనతో రానున్న నాలుగు రోజుల్లో పలు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

ఇది క్రమంగా అల్పపీడనంగా బలపడనుందని వాతావరణ శాఖ హెచ్చరిక చేసింది.. అది ఈ నెల 13 నుంచి 15 మధ్య వాయు గుండంగా రూపాంతరం చెంది, ఈ నెల 17 నాటికి ఏపీ సమీపంలోనే తీరం దాటవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.అల్పపీడనం క్రమే ణా బలపడి తుఫానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఈ నెల 15, 16 తేదీల్లో దక్షిణ కోస్తా – ఉత్తర తమిళనాడు మధ్య తీరం తాకవచ్చని అంచనా వేస్తున్నారు. అల్ప పీడనం ఏర్పడిన తరువాత దీని కదలిక పైన పూర్తి స్పష్టత వస్తుందని వెల్లడించారు.అల్పపీడనం తీవ్ర వాయు గుం డంగా బలపడి, ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

మిగతా 2లో

## కనకదుర్గమ్మకు వెంకటేశ్వర స్వామి పట్టు వస్త్రాలు



తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టు వస్త్రాల సమర్పణ...

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- ఏడుకొండల పై కొలువై ఉన్న దేవ దేవుడు కలియుగ దైవం పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పట్టు వస్త్రాలను కనకదుర్గమ్మ వారికి సాంప్రదాయ బద్ధంగా సమర్పించారు. స్వామి వారి సన్నిధి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి బి. దొరస్వామి ఆధ్వర్యంలో మహిషాసుర మర్దని అలంకృత కనకదుర్గమ్మకు పట్టు వస్త్రాలు శుక్రవారం సమర్పించారు. వీరికి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కె.ఎస్. రామరావు స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా ఈఓ రామారావు అమ్మవారి చిత్రపటం, శేష వస్త్రం, అమ్మవారి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఎస్. కళాబాయి, బిఎస్ ప్రియదర్శిని,బి. భరత్, మునికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోం

విజయవాడలో రైతు బజార్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి నాదెండ్ల

గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్ లో రైతు బజార్లను సందర్శించిన నాదెండ్ల



వినియోగదారులతో మాట్లాడి



వివరాలు తెలుసుకున్న మంత్రి

## దుర్గమ్మ హంస వాహన సేవ రద్దు



ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:- ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రులు శనివారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో చివరి రోజు నిర్వహించే దుర్గమ్మ వారి హంస వాహనం సేవను ప్రభుత్వం రద్దు చేసింది. అమ్మవారి జలవిహారం రద్దు కావడంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. కృష్ణా నదిలో నీటి ప్రవాహ స్థాయి అధికంగా ఉంది. అలాగే ఎగువ ప్రాంతం నుంచి దాదాపు 40 క్యూసెకుల వరద నీరు నదిలో ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మ వారి జల విహారాన్ని రద్దు చేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

## యుద్ధాలతో తీవ్ర నష్టాలు

లావోస్ ఈస్ట్ అసియా సమ్మిట్‌లో ప్రధాని మోదీ

2లో




శనివారం అక్టోబర్ 12 2024
ప్రజాభూమి

## ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వం జీవో జారీ

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
పంచాయతీ, మున్సిపల్, వార్డు స్థాయిలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం నాడు జీవో జారీ చేసింది. గ్రామస్థాయిలో సర్పంచ్ లేదా ప్రత్యేక అధికారి, మున్సిపాలిటీ స్థాయిలో కౌన్సిలర్ లేదా కార్పోరేటర్ చైర్మన్‌గా కమిటీలు ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి లేదా వార్డు ఆఫీసర్ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ కన్వీనర్‌గా ఉంటారని జీవోలో ప్రభుత్వం పేర్కొంది. ఇద్దరు డ్వాక్రా గ్రూపు సభ్యులు, ముగ్గురు స్థానికులు కమిటీలో సభ్యులుగా ఉంటారని పేర్కొంది. ఈ కమిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొనసాగనుంది. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. కమిటీల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

# మరో తుఫాను ముప్పు

మొదటిపేజీ తరువాయి

ఈ ప్రభావంతో రానున్న నాలుగు రోజుల్లో ఏపీలోకి దక్షిణ కోస్తా ప్రాంతంలో పాటుగా ఉత్తర తమిళనాడులో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.ప్రధానంగా ఏపీలోని గోదావరి జిల్లాలతో పాటుగా సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనాగా వెల్లడించింది. అదే విధంగా ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటుగా కఅష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, నెల్లూరు, వైయస్ఆర్, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ రోజు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కరిసే అవకాశం ఉందని వెల్లడించింది.తుఫాను ప్రభావంతో రాష్ట్రంలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు భావిస్తున్నారు. ఇదే సమయంలో అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడింది. కర్నాటక, గోవా తీరాలకు సమీపంలో కేంద్రీకఅతమై ఉన్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఇది వాయవ్య దిశగా కదులుతూ రెండు లేదా మూడు రోజుల్లో మధ్య అరేబియా సముద్రంలో వాయుగుండంగా బలపడుతుందని తెలిపింది.

తెలంగాణలోనూ..

అటు, తెలంగాణలోనూ రాగల 3 రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని పేర్కొంది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో వానలు పడతాయని హెచ్చరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు పడతాయని పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.కాగా, ప్రతీ ఏడాది అక్టోబరులో ఏపీకి తుపానుల ముప్పు తీవ్రంగా ఉంటుంది. గత నెలలో వచ్చిన తుపానులు తీవ్ర ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. గతంలో పైలిన్, హుద్ హుద్, అంపన్ తుపానులు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ నెలలో అరేబియా సముద్రంలో ఒకటి, బంగాళాఖాతంలో రెండు తుపాన్లు ఏర్పడే అవకాశాలున్నాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:
ఒక్క రోజులోనే ప్రభుత్వ ఉద్యోగుల చేత 60 లక్షలకు పైగా పింఛన్లను పంపిణీ చేయించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదని ఏపీ గృహ నిర్మాణ, సమాచార, పౌర సరఫరాల శాఖ మంత్రి పార్థసారథి కొనియాడారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఈరోజు ఆయన తన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను చంద్రబాబు అమలు చేస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం అన్నింటి పైనా పార్టీ రంగులు, బొమ్మలు వేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం ప్రజా ధనాన్ని కాపాడుతోందని చెప్పారు. మేనిఫెస్టో పేరుతో గత ప్రభుత్వం దోపిడీ చేసిందని... ఐదేళ్ల పాలనలో రూ. 10.50 లక్షల కోట్ల అప్పు చేసిందని పార్థసారథి తెలిపారు. అవినీతిని వ్యవస్థీకృతం చేశారని దుయ్యబట్టారు. లబ్ధిదారులకు ఇచ్చే గృహ నిర్మాణ వ్యయాన్ని రూ. 2.50 లక్షల నుంచి రూ. 1.80 లక్షలకు తగ్గించింది కూడా గత ప్రభుత్వమేనని విమర్శించారు. సాక్షి పత్రికకు గత ప్రభుత్వం నిధులు ఇవ్వడంపైనా... ప్రభుత్వ ప్రకటనలను సాక్షికి మాత్రమే ఇవ్వడంపైనా విచారణ జరుపుతున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకొచ్చి లక్షల మందికి ఉపాధిని కల్పించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. పెట్టుబడిదారులు ఏపీకి క్యూ కడుతున్నారని చెప్పారు.

రాష్ట్రంలో ఏ పేదవాడు కూడా నాకు ఇల్లు లేదు అనే మాట అనకుండా వచ్చే అయిదేళ్లలో నిరుపేదలు అందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్ధేశం చేశారని, ఆ లక్ష్య సాధన దిశగా గృహనిర్మాణ శాఖ ముందుకు అడుగులు వేస్తున్నదని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. రాష్ట్ర సచివాలయం నాలుగో బ్లాక్ మొదటి అంతస్తులో ఆధునీకరించిన తన చాంబర్‌లో శాస్త్రోత్తంగా శుక్రవారం ఆయన ప్రవేశించారు.ఎస్సీలకు, బీసీలకు మేమే చాంఫియన్లు అని చెప్పుకునే గత పాలకుల హయాంలో గృహ నిర్మాణ శాఖలో ఎన్నో అవకతవకలు జరిగాయని, నిరుపేదల గృహ నిర్మాణాలకై కేంద్రం ఇచ్చిన దాదాపు రూ.4,500 కోట్ల నిధులను పక్కదోవ పట్టించి నిరుపేదలకు అన్యాయం జరిగిందన్నారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక్కొక్క యూనిట్ కు రూ.2.50 లక్షల రుణ సహాయాన్ని అందజేస్తే, దాన్ని రూ.1.80 లక్షలకు తగ్గించడమే కాకుండా ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికై రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు అదనంగా అందజేసే ఆర్థిక సహాయాన్ని కూడా పూర్తిగా రద్దు చేసిన ఘనత గత ప్రభుత్వానిదే అన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఎన్నో తప్పిదాలు జరిగాయని, రాష్ట్రాన్ని రూ.10.50 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి దింపడమే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు. రాష్ట్రంలో ఎటువంటి ఆదాయ వనరులు, అభివృద్ధి లేకుండా చేశారని, గతంలో జరిగిన ఇటువంటి తప్పిదాలు అన్నింటినీ చక్కదిద్ది రాష్ట్రాన్ని ఒక గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం వంద రోజుల పాలనలో ముఖ్యమంత్రి ఎంతగానో కృషిచేశారని మంత్రి తెలిపారు. యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని, అభివృద్ధిని అందిపుచ్చుకునేలా యువతీ యువకులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సెస్ ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రజలు కేవలం సంక్షేమ పథకాల పైనే ఆధారపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఏర్పాటుచేసే దిశగా కృషి జరుగుతోందని, 2029 నాటికి రాష్ట్ర జీడీపీ , ప్రతి పౌరుడి తలసరి ఆదాయం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంలోనే కాకుండా, ఇంకా వారికి ఏ విధంగా మేలు చేకూర్చగలమో అనే కోణంలో ఆలోచించి ప్రతిపాదనలు రూపొందించాలని ఈ మధ్య జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లుగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని మంత్రి తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం చెపుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రకటనలు జారీలో ఇష్టానుసారంగా ప్రవర్తించడమే కాకుండా తమకు నచ్చిన పేపర్లకు పెద్ద ఎత్తున జారీచేస్తూ, నచ్చని పేపర్లు వాటంతట అవే విత్ డ్రా అయ్యే పరిస్థితులు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయంలో రూ.200 -లు పత్రిక కొనుగోలుకు ఇస్తూ అనధికారికంగా పలానా పత్రికనే కొనుగోలు చేయాలని నిర్ధేశించినట్లు సమాచారం ఉందని, దానిపై విచారణ జరుగుతోందన్నారు. సంబంధిత జీవోను కూడా రద్దు చేశామన్నారు. రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎం.డి. కె.రాజబాబు, సమాచార శాఖ అదనపు సంచాలకులు ఎల్.స్వర్ణలత, సంయుక్త సంచాలకులు పి.కిరణ్ కుమార్ మంత్రికి పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

# నాణ్యతలేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోం

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-
పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేడు విజయవాడలోని రైతుబజార్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంట కాలువ రోడ్ లో ఉన్న రైతు బజార్లలో ప్రజలకు విక్రయించే సరకుల నాణ్యత, ధరలపై స్వయంగా పరిశీలన చేపట్టారు. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. పామాయిల్ రూ.110కి, సన్ ఫ్లవర్ ఆయిల్ ను రూ.124కు విక్రయించాలని ఆదేశాలు ఇచ్చారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేయాలని ప్రభుత్వ నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఆ మేరకు రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచించే బోర్డులు ఏర్పాటు చేయించారు.ఇక, ప్రతి రేషన్ కార్డుపై రిఫైన్డ్ ఆయిల్‌ను గరిష్ఠంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో... రాష్ట్రంలోని కోటి 49 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు ద్వారా సబ్సిడీ ధరలపై వంట నూనె అందనుంది.

పండుగ సమయంలో వంటనూనెలతో పాటు కూరగాయల ధరలు సైతం ఆకాశాన్నంటాయి. ఈ క్రమంలో ఏపీ ప్రజలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. తక్కువ ధరకే వంట నూనెలు అందించేలా చర్యలు చేపట్టింది. శుక్రవారం నుంచి కిలో పామాయిల్ రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కే విక్రయించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వంట నూనె సప్లయర్లు, డిస్ట్రిబ్యూటర్లను కోరగా.. వారు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, ఇండోనేషియా, మలేషియా, ఉక్రెయిన్ నుంచి దిగుమతులు తగ్గడంతో పాటు పన్నులు, ప్యాకేజీ ఖర్చులు పెరగడంతో ధరలు పెరిగినట్లు మంత్రి నాదెండ్లతో సమావేశంలో వ్యాపారులు వివరించారు. ఈ క్రమంలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకూ ఒకే రకమైన ధరల్ని



అమలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని నిర్ణయించారు. ఈ ధరలు శుక్రవారం నుంచి ఈ నెలాఖరు వరకూ అందుబాటులో ఉండనున్నాయి. ఒక్కో రేషన్ కార్డుపై 3 లీటర్ల పామాయిల్, ఒక లీటర్ సన్ ఫ్లవర్ ఆయిల్ చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

అటు, ప్రజలకు విక్రయించే సరుకుల నాణ్యత, ధరలపై విజయవాడలోని రెండు రైతు బజార్లను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురునానక్ కాలనీ, పంటకాలువ రోడ్డులోని రైతు బజార్లను ఆయన పరిశీలించారు. వంటనూనెలు, ఉల్లి, టమాటా విక్రయాలపై వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు.

లీటర్ పామాయిల్ రూ.110, సన్ ఫ్లవర్ ఆయిల్ రూ.124కి విక్రయించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతు బజార్లలోని దుకాణాల వద్ద ధరలు సూచిక బోర్డులను అప్పటికప్పుడే ఏర్పాటు చేయించారు. అక్కడ కూరగాయల నాణ్యతను సైతం పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఆయిల్ విక్రయించాలని.. నాణ్యత లేని ఉత్పత్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యాపారులను హెచ్చరించారు. పండుగ వేళ ప్రభుత్వ చర్యలపై వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ధరల తగ్గుదలతో కాస్త ఉపశమనం కలుగుతుందని అన్నారు.

## ఏపీకి సీఎం చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి
మంగళగిరి పరిధిలోని కొలనుకొండలో కియా కార్ల షోరూమ్‌ను మంత్రి నారా లోకేశ్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలకమైన వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో పక్క రాష్ట్రాలతో ఏపీ పోటీ పడాలని అన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టబోమని, పక్క రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతామన్న వారందరినీ తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన చెప్పారు. టీసీఎస్, లులూ, రిలయన్స్ వంటి కంపెనీలు ప్రస్తుతం ఏపీ వైపు చూస్తున్నాయని ఆయన అన్నారు. దానికి కారణం మన బ్రాండ్ అంబాసిడర్, ఆయన పేరే నారా చంద్రబాబు నాయుడు అని లోకేశ్ పేర్కొన్నారు. ఎక్కడి వెళ్లినా చంద్రబాబు నాయుడి రాష్ట్రం అంటున్నారని, ఆయనపై ఉన్న విశ్వసనీయత, నమ్మకం వల్లే రాష్ట్రంలోకి తిరిగి పెద్ద ఎత్తున పెట్టుబడులు వచ్చే పరిస్థితి ఉందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడికి వెళ్లినా అక్కడ కనిపించే కియా కార్లు 'మేడిన్ ఆంధ్రప్రదేశ్' కావడం గర్వించదగ్గ విషయమని లోకేశ్ వివరించారు. రాజధాని ప్రాంతంలో ఉన్న ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు పెద్ద ఎత్తున ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయని మంత్రి నారా లోకేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. సేవల రంగానికి చెందిన కంపెనీలను ఉత్తరాంధ్రకు తీసుకొస్తామని ఆయన అన్నారు. రాయలసీమలో తయారీ రంగ పరిశ్రమల నెలకొల్పుతామని అన్నారు. గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్ సంస్థలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. మాజీ సీఎం జగన్ జిల్లాల పర్యటనకు వెళితే ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్మిషన్ ఇస్తామని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అయితే శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇక రెడ్‌బుక్‌లో పేరు ఉందంటూ వైసీపీ నాయకులు వణికిపోతున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పాదయాత్ర సమయంలో చెప్పినట్టుగానే భూకబ్జాలకు పాల్పడిన వారిపై, చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటామని అన్నారు. అలాంటి వారిని విడిచిపెట్టబోమని స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వంపై నకిలీ వార్తలు ప్రచారం చేస్తున్నారని, ఫేక్ ప్రచారం చేసేవాళ్లపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి వార్నింగ్ ఇచ్చారు. ఫేక్ ప్రచారం చేసేవారిపై చర్యల విషయంలో ఎలాంటి అనుమానాలు అవసరంలేదని అన్నారు.

## కాకినాడ డీఎఫ్ఓ రవీంద్రనాథ్ రెడ్డి తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆగ్రహం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:
డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ కాకినాడ అటవీశాఖ అధికారి రవీంద్రనాథ్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్రనాథ్ రెడ్డి కాకినాడ డీఎఫ్ఓగా పనిచేస్తున్నారు. అయితే, పవన్ కల్యాణ్ పేరు చెబుతూ మైనింగ్, అటవీశాఖ సిబ్బందితో సమావేశాలు నిర్వహిస్తున్నారంటూ ఆయనపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై పవన్ కల్యాణ్ విచారణకు ఆదేశించారు. పవన్ కల్యాణ్ తో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయంటూ రవీంద్రనాథ్ రెడ్డి చెప్పుకుంటున్నట్టు తెలిసింది. తాను చెప్పినప్పుడు మాత్రమే మైనింగ్ వాహనాలు బయటకు కదలాలని అధికారులకు రవీంద్రనాథ్ రెడ్డి హుకుం జారీ చేసిన విషయం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో, రవీంద్రనాథ్ రెడ్డి వ్యవహారశైలిపై సమగ్ర విచారణ జరపాలంటూ పవన్ ఆదేశాలు జారీ చేశారు.

# జపాన్ సంస్థకు నోబెల్ శాంతి బహుమతి !

స్టాకహోం : నోబెల్ శాంతి బహుమతి జపనీస్ సంస్థ 'నిహాన్ హిడాంకియో'ను వరించింది. ప్రపంచవ్యాప్తంగా అణ్వాయుధాలను నివారించడంలో ఆ సంస్థ చేస్తున్న కృషికి గాను ఈ బహుమతిని ప్రకటించినట్లు నోబెల్ బృందం శుక్రవారం ప్రకటించింది.హిరోషిమా, నాగసాకిల్లో అణుబాంబు దాడి నుండి ప్రాణాలతో బయటపడిన బాధితుల ఉద్యమం ఈ సంస్థ రూపుదిద్దుకుంది. ఈ సంస్థను హిబాకుషా అని కూడా పిలుస్తారు. అణ్వాయుధాలు లేని ప్రపంచాన్ని సాధించడానికి, అణ్వాయుధాలను మళ్లీ ప్రయోగించకుండా ఉండేలా దేశాలను అప్రమత్తం చేసేందుకు ఈ సంస్థ తీవ్రంగా కృషి చేస్తోంది. తమ వెలకట్టలేని అనుభవాల ద్వారా శాంతి కోసం యత్నిస్తున్న బాధితులను ఈ శాంతి బహుమతితో సత్కరిస్తున్నట్లు నోబెల్ కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది.వర్ణించలేని బాధను వివరించేందుకు, అనూహ్యమైన ఘటనల గురించి ఆలోచించడానికి, అణ్వాయుధాల వలన కలిగే అపారమైన నష్టాన్ని, బాధను గ్రహించడానికి వారి అనుభవాలు సహాయపడతాయని తెలిపింది. సుమారు 80 ఏళ్లుగా యుద్ధంలో ఎలాంటి అణ్వాయుధాలను వినియోగించలేదని కమిటీ ఉద్ఘాటించింది. అణ్వాయుధాల ప్రయోగం నిషిద్ధం కోసం నిహాన్ హిడాంకియో చేసిన ప్రయత్నాలను గుర్తిస్తూ.. నోబెల్ కమిటీ కూడా అణ్వాయుధాలను ప్రయోగించకూడదన్న అంశాన్ని పునరుద్ఘాటించింది. ఈ అవార్డు ప్రకటించడం పట్ల నిహాన్ హిడాంకియో సంస్థ అధ్యక్షుడు తొషియుకి మిమాకి సంతోషాన్ని వ్యక్తం చేశారు.రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో హిరోషిమా, నాగసాకిలపై అణుబాంబును ప్రయోగించిన సంగతి తెలిసిందే.

# టాటా ట్రస్ట్స్ కొత్త చైర్మన్‌గా నోయెల్ టాటా

ముంబయి : టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా రతన్‌టాటా సోదరుడు నోయల్ టాటా నియమితులైనట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. రతన్ టాటా వారసుడిగా నోయల్ కొనసాగనున్నారు. ముంబయిలో శుక్రవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. వయస్సు సంబంధిత అనారోగ్య సమస్యలకు ముంబయిలోని బ్రీచ్ కాండీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ రతన్ టాటా బుధవారం రాత్రి మరణించిన సంగతి తెలిసిందే. మొత్తం టాటా ట్రస్ట్‌లలో నాలిగింటికి నోయెల్ టాటా (66) చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. పలు టాటా కంపెనీలకు ఆయన నాయకత్వం వహిస్తున్నారు. టాటాగ్రూప్‌లో 66 శాతం వాటాను టాటా ట్రస్ట్ కలిగి ఉన్నందున నోయెల్ నియామకం ప్రాముఖ్యతను సంతరించుకుంది.

ఇప్పటికే టాటా ట్రస్ట్స్‌తో అనుబంధం

టాటా ట్రస్ట్స్‌లో, ఇప్పటికే, నోయెల్ టాటా చాలా చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం, టాటా ట్రస్ట్స్ పరిధిలోకి వచ్చే సర్ రతన్ టాటా ట్రస్ట్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్‌లకు ఆయన ట్రస్టీగా ఉన్నారు. ఈ ట్రస్టులు టాటా గ్రూప్ దాతృత్వ కార్యకలాపాలను నిర్వహిస్తాయి. టాటా గ్రూప్ మాతృ సంస్థ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కు 66 శాతం వాటా ఉంది.

నోయెల్ టాటా హయాంలో గ్రూప్ కంపెనీల ముందడుగు

నోయెల్ టాటా చాలా టాటా గ్రూప్ కంపెనీల బోర్డుల్లో సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్‌లోని రిటైల్ కంపెనీ ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌కు చైర్మన్‌గా & టాటా స్టీల్, టైటన్‌లకు వైస్ చైర్మన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ట్రెంట్ హయాంలో సాధించిన విజయాలు సర్వత్రా ప్రశంసలు అందుకున్నాయి. ట్రెంట్ మార్కెట్ క్యాప్ రూ.2.93 లక్షల కోట్లకు చేరుకుంది. నోయెల్ టాటా ఆగస్టు 2010 నుంచి నవంబర్ 2021 వరకు టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్‌గా కూడా ఉన్నారు. ఆయన పదవీ కాలంలో కంపెనీ టర్నోవర్ 500 మిలియన్ డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు పెరిగింది.




# యుద్ధాలతో తీవ్ర నష్టాలు

లావోస్ ఈస్ట్ అసియా సమ్మిట్‌లో ప్రధాని మోదీ
ఈ యుద్ధాలతో నష్టపోతున్నది సౌత్ దేశాలే
ఉగ్రవాదంతోనూ శాంతికి పెను ప్రమాదం
కలిసికట్టుగా ఎదుర్కొంటేనే మానవళికి మనుగడ

న్యూఢిల్లీ:ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు గ్లోబల్ సౌత్ దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. లావోస్‌లోని 19వ ఈస్ట్ ఆసియా సమ్మిట్‌లో శుక్రవారం ప్రసంగిస్తూ.. తాను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చానని పేర్కొన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని.. యుద్ధంతో సమస్యలకు పరిష్కారాలు లభించవు అని అన్నారు.

ప్రపంచ శాంతికి ఉగ్రవాదంతో ముప్పు..

ప్రపంచ శాంతిభద్రతకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన సవాలుగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలసికట్టుగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలని కోరారు. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను అందరూ గౌరవించాలని అన్నారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలని మోదీ అభిలంషించారు. యురేషియా, పశ్చిమాసియాల్లో శాంతి స్థిరత్వం పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

ఐక్య రాజ్యసమితి చట్టాలకు లోబడి సముద్ర కార్యకలాపాలు జరగాలని ఈ సదస్సులో మోదీ స్పష్టం చేశారు. ఈ సదస్సులో ముందుగా ఇటీవల వియత్నాంలో యాగి తుపాను కారణంగా మరణించినవారికి సంతాపం ప్రకటించారు.

ప్రజాభూమి



## ప్రజలందరికీ విజయ దశమి పండుగ శుభాకాంక్షలు


ప్రజాభూమి,తిరుపతి,





విజయ దశమి పండుగ సందర్భంగా తిరుపతి జిల్లాలోని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, డిఆర్ఓ పెంచల కిషోర్.విజయ దశమి పండుగ అనేది భక్తి శ్రద్దలతో ప్రజలు జరుపుకునే అత్యంత ముఖ్యమైన పండుగ అని, నవరాత్రి పండుగ సందర్భంగా, భక్తులు దుర్గాదేవి యొక్క తొమ్మిది రూపాలను ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారనీ, ఇది ధర్మం యొక్క ఆధిపత్యాన్ని మరియు చెడుపై మంచి విజయాన్ని సూచిస్తుందనీ,విజయ దశమి పండుగ సందర్భంగా ఆ దుర్గా దేవి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి నిండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో సిరిసంపదలతో తుల తూగాలని ఆకాంక్షిస్తున్నామని వారు తెలిపారు.

## శ్రీ రాజ శ్యామలా దేవి అలంకరణలో శ్రీ మరకత కాళీ దేవి కటాక్షం





ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం రాయలచెరువు కట్ట దగ్గర వెలిసి ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వరానంద స్వామి వారి ఆశీస్సులతో శ్రీ మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి మాతాజీ శ్రీ రమ్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ దశమహావిద్యా దివ్యోత్సవములు ఘనంగా జరుగుచున్నాయి. శుక్రవారం తొమ్మిదవ రోజు రోజు ఉదయం శ్రీ రాజ శ్యామల దేవి అలంకరణలో అమ్మవారిని ప్రాతఃకాలం సుప్రభాతంతో మేల్కొల్పి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకము, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక పూజలు , హోమం నిర్వహించారు. అనంతరం మాతాజీ ఆశీస్సులతోస్త్రీ మూర్తులకు సువాసినీ పూజ, పాద పూజ చేశారు. జగత్తును పరిపాలించే అలంకరణలో శ్రీ మరకత కాళీ దేవి శ్రీ రాజశ్యామలా దేవిగా భక్తులను కటాక్షించారు.ఆలయానికి విశేష సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారుభక్తులందరికీ మాతాజీ వారి దర్శనము, ఆశీస్సులు మంత్రోపదేశములు అందించారు.సాయంత్రం శ్రీ మాతాజీ వారి కరకమలములచే శ్రీ రాజశ్యామలా దేవి అవతారమునకు విశిష్ట పూజలు చేసి, దర్బారు సేవ చేశారు. సాంస్కృతిక కళాకారులు గాన కచేరి చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అవతారంలో ఏకవీర దేవి దర్శనం

ప్రజాభూమి, రామచంద్రపురం



దేవీ నవరాత్రులలో తొమ్మిదవ రోజు శుక్రవారం మహాపర్వదినమును పురస్కరించుకొని ఏకవీర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండలం సూరవారి పల్లి గ్రామంలో వెలసి ఉన్న సురభి గో సంరక్షణ శాలలో శ్రీ దుర్గా దేవి అమ్మవారికి విశిష్ట పూజలు నిర్వహించబడినది. పూజలోని ప్రతి ఉపచారము యొక్క విశిష్టతను భక్తులకు వివరించారు. అమ్మవారికి నివేదన ప్రసాదం భక్తులందరికీ పంచిపెట్టారు. అనంతరం అంగరంగ వైభవంగా అమ్మవారు గోశాల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేశారు. తదుపరి భక్తులచే దర్బార్ సేవ, కుంకుమ అర్చనలు జరిగాయి. భక్తి పాటలు కచేరి జరిగింది చివరగా భక్తులకి తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు.

## పోలీసుల తీరుపై దళితులు నిరసన

ప్రజా భూమి, రేణిగుంట

రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ తారక రామ నగర్ లో రెండు రోజుల క్రితం సమత సైనిదళ్ రాయలసీమ కోఆర్డినేటర్ రెడ్డప్ప టిడిపి నాయకుల మధ్య జరిగినఅంబేద్కర్ భవన స్థల వివాదంలో టిడిపి నాయకులు దళితులపై దాడి చేశారని రేణిగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు తీసుకోలేదని నిరసిస్తూ శుక్రవారం రేణిగుంట అంబేద్కర్ విగ్రహం ముందు రేణిగుంట మండల ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. టిడిపి నాయకులపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసును నమోదు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ భవన నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం చర్చించారు. ఈ సందర్భంగా రెడ్డప్ప మాట్లాడుతూ 2018 లో అప్పటి ఎమ్మెల్యే గోపాలకృష్ణారెడ్డి ని అంబేద్కర్ భవనం కావాలని అందరూ దళిత నాయకులంతా కలసి అడిగామని అందుకు స్పందించిన మాజీ ఎమ్మెల్యే ఎమ్మార్వో తో మాట్లాడి 30 సెంట్లు భూమిని అంబేద్కర్ భవనం నిర్మాణానికి కేటాయించారని అన్నారు. అప్పటినుంచి ఆ స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండా కాపు కాస్తున్నామని తెలిపారు. స్థానిక టిడిపి నాయకుడు బుజ్జి నాయుడు బాలాజీ తదితరులు ఆ స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. అంబేద్కర్ భవన నిర్మాణానికి చేపట్టిన పనులను టిడిపి నాయకులు వచ్చి తనపై దాడి చేశారని ఆ విషయాన్ని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు కొత్తగా మహిళ భవనం నిర్మిస్తామంటూ స్థానికంగా తన అనుచరులను పెట్టుకొని తనపై దుర్భాషలాడారని ఎటువంటి పరిస్థితుల్లో ఆ స్థలంలో అంబేద్కర్ భవనం తప్ప ఇంకేటువంటి భవనాలు నిర్మాణానికి ఒప్పుకోమని తెలిపారు.ఈ కార్యక్రమంలో తులసిరాజన్, ఐజయ్య,మధు, మురళి,చలపతి,సెల్వ రాజు,ఆంటోని,మురగయ్య, కంజాక్షి కుమార్,మునిరత్నం,కస్తూరి,వాణికుమారి తదితర మహిళలు ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.



## వైభవం..శ్రీకల్యాణ వెంకన్న రథోత్సవం..-బ్రహ్మరథంపై ఊరేగిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు

### -అశ్వవాహనంపై కల్కి అవతారంలో స్వామి దర్శనం







ప్రజా భూమి, తిరుపతి రూరల్

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బ్రహ్మరథంపై ఊరేగారు. గోవింద నామస్మరణలతో బ్రహ్మరథాన్ని భక్తులు ముందుకు లాగుతుండగా స్వామి, అమ్మవార్లు అభయ హస్తంతో దీవెనలను అందించారు. ఆలయం నుంచి బయలుదేరిన బ్రహ్మరథానికి ఉప్పు, మిరియాలు చల్లుతూ భక్తులు కర్పూర హారతులతో స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి రథోత్సవం ముందు వృషభాలు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా కళాకారులు, చెక్క భజనలు, కేరళ వాయిద్యాలు, కళాకారుల దేవతా రూపాలతో శోభాయమానంగా సాగింది. ప్రధాన ఆలయం నుంచి ఉదయం 7గంటలకు బయలుదేరి స్వామి వారి బ్రహ్మరథం 11.30 గంటలకు తిరిగి ఆలయం వద్దకు చేరుకుంది. సుమారు 4.30 గంటల పాటు స్వామి వారి బ్రహ్మరథం గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ భక్తుల నుంచి పూజలు అందుకుంది.

### అశ్వవాహనంపై కల్కీ అవతారం

శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు అశ్వవాహనంపై కల్కీ అవతారంలో శుక్రవారం రాత్రి భక్తులకు దర్శనమిచ్చారు. కలియుగంలో దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు స్వామి వారు కల్కీ అవతారం ధరించి అశ్వవాహనంపై ఊరేగుతూ భక్తులను పాప విముక్తులను చేశారు. తనువును పులకరింపజేసే మలయమారుతాలు.. మనసుని పరవశింప చేసే గోవింద నామాలు.. ఆధ్యాత్మికానుభూతిని ఇనుమడింపజేసే వేద పండితుల మంత్రాలు.. శ్రవణానందకరంగా మంగళ వాయిద్యాలు.. కన్నుల పండువుగా కళాబృందాల నృత్య అభినాయలు.. ఠీవిగా ముందుకేగుతున్న అశ్వాలు.. అడుగడుగునా కర్పూర హారతుల నడుమ ఉభయదేవేరి సమేతంగా మలయప్ప స్వామి కల్కీ అవతారంలో అశ్వ వాహనంపై భక్తులను కటాక్షించారు. ఈ వాహన సేవల్లో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీ దంపతులు, కుమారులు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

### నేడు చక్రస్నానం..

తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాలలో తొమ్మిదవ రోజు శనివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల మధ్యన చక్రతాళ్వార్ కు అభిషేకం నిర్వహించిన పుష్కరణిలో చక్రస్నానం చేయించనున్నారు. పుష్కరణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించిన తరువాత పుష్కరణిలో చక్రతాళ్వార్ కు స్నానం చేయించ నున్నారు. బ్రహ్మోత్సవాలలో ఆఖరి ఘట్టంగా చక్రస్నానం నిర్వహించడం ఆనవాయితీ. అదే రోజు సాయంత్రం జరిగే ధ్వజ అవరోహణంతో ఉత్సవాలను ముగిస్తారు.

## భారీ వర్ష సూచన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా చర్యలు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి,




రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని విపత్తు నిర్వహణ సంస్థ అలర్ట్ సందేశం మేరకు మన తిరుపతి జిల్లాలోని జిల్లా, డివిజన్, మునిసిపల్, మండల అధికారులు అందరూ సమన్వయంతో ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టి సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుండి అందిన సందేశం మేరకు తిరుపతి జిల్లాలో అక్టోబర్ 14 నుండి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అందరు మండల రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆర్ అండ్ బి, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ తదితర సంబంధిత శాఖల వారు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బియ్యము, కందిపప్పు తదితరాలు తగినంత స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ శాఖ వారు జనరేటర్లు అందుబాటులో ఉండేలా, అలాగే శిథిలావస్థలో ఉన్న భవనాలు, పూరి గుడిసెలో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరం మేరకు పునరావాస కేంద్రాలలో తరలించేలా, పునరావాస కేంద్రాలను గుర్తించి తగిన ఏర్పాట్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ మున్సిపల్ శాఖ వారు పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే అందరు జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అన్ని స్థాయిలలో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ కూడా ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు

## ఘాట్ల పైన రెడ్ క్లాత్ ఉండకుండా కన్వేయర్ బెల్ట్ ద్వారా నిర్వహణ పరిశీలన

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం దసరా నవరాత్రుల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. సీతమ్మ పాదాలు దగ్గర ఉన్న కన్వీయర్ బెల్ట్ ద్వారా తీస్తున్న రెడ్ క్లాత్ ని పరిశీలించారు. రెడ్ క్లాత ఘాట్ల పైన ఎక్కడ ఉండకుండా పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేయాలని అక్కడున్న సిబ్బందిని ఆదేశించారు.

దసరా నవరాత్రుల ఉత్సవాల్లో అమ్మవారి దర్శనానికి వచ్చే ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రులలో విజయవాడ నగరపాలక సంస్థ వారు చేసిన ఏర్పాట్లలో ఎటువంటి లోటు లేకుండా చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తూ, త్రాగునీరు అందించడంలో ఎటువంటి లోపం లేకుండా క్యూలైన్ల వద్దనే అందిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు.

తదుపరి వైయస్ఆర్ జక్కంపూడి కాలనీ లో పర్యటించే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వాళ్ల సమస్యలను త్వరగా పరిష్కరించేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## చంద్రబాబు నీకసలు సిగ్గుందా?ఈవీఎంలపై ఇంకా ఎన్ని యూ టర్న్‌లు?

**బీజేపీతో ఉంటే ఒకలా! లేకుంటే మరోలా!**

**ప్రజాస్వామ్యం కోసం బాబు మాట్లాడటం ఆశ్చర్యం!**

**అచ్చం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది:మాజీ మంత్రి మెరుగు నాగార్జున ఆక్షేపణ**

**వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి మెరుగు నాగార్జున**

ప్రజాభూమి ప్రతినిదితాడేపల్లి:



ఎన్నికల్లో ఈవీఎంల వినియోగంపై లెక్కలేనన్ని సార్లు యూటర్న్ తీసుకున్న చంద్రబాబుగారు ప్రజాస్వామ్యం కోసం మాట్లాడుతుండటం సిగ్గు చేటని మాజీ మంత్రి మేరుగు నాగార్జున మండిపడ్డారు. బీజేపీతో కలసి ఉంటే ఓ మాట, లేకుంటే మరో మాట.. ఎన్నికల్లో గెలిస్తే ఓ మాట, ఓడితే మరో మాట ఫిరాయించే చంద్రబాబు, మా పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆక్షేపించారు. చంద్రబాబు మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అభివర్ణించారు.

2014 ఎన్నికల తర్వాత చాలా పార్టీలు, మేధావులతో పాటు, ప్రజల్లో కూడా ఈవీఎంలపై అనేక సందేహాలు వచ్చాయని గుర్తు చేసిన మెరుగు నాగార్జున, వాటికి హేతుబద్ధతతో సమాధానం చెప్పాల్సిన వ్యవస్థలు మౌనంగా ఉండటం బాధాకరమని అన్నారు. అందుకే ప్రజల్లో వచ్చిన అనుమానాలు తీర్చాడానికి, ప్రజాస్వామ్య వ్యవస్థల మీద గౌరవం, విశ్వాసం పెంచడానికి తమ పార్టీ ప్రయత్నిస్తోందని.. ఆ దిశలోనే అటు ప్రకాశం, ఇటు విజయనగరం జిల్లాల్లో వీవీప్యాట్‌ల లెక్కింపు కోరామని ఆయన వెల్లడించారు. ఎన్నికలు జరిగి నెలలు గడిచినా, ఆయా జిల్లాల్లో కొన్ని ఈవీఎంలు ఫుల్ ఛార్జింగ్‌తో ఉండడం, పోలింగ్ ఓట్లు, కౌంటింగ్ ఓట్ల మధ్య వ్యత్యాసాలు అనుమానాలు మరింత బలపడేలా చేశాయని చెప్పారు.తాజాగా హరియాణ ఎన్నికల ఫలితాలు కూడా యావత్‌దేశాన్ని ఆశ్చర్యచకితులను చేశాయన్న మాజీ మంత్రి, ఆ ఫలితాలపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు ప్రస్తావించారు. అందుకే హరియాణ ఎన్నికల ఫలితాలకు, ఇక్కడ మన రాష్ట్ర ఎన్నికల ఫలితాలకు తేడా లేదని, అక్కడా అవే అనుమానాలు ఉన్నాయని జగన్‌గారు ట్వీట్ చేశారని తెలిపారు. బ్యాలెట్ విధానంలో ఎన్నికలు జరిగితేనే, ప్రజాస్వామ్యం విరాజిల్లుతుందని జగన్‌గారు పేర్కొన్నారని అన్నారు.ఇటీవల 543 ఎంపీ స్థానాలకు ఎన్నికలు జరిగితే 530 సీట్లలో వీవీ ప్యాట్‌లకు, పోలైన ఓట్లకు మధ్య వ్యత్యాసం ఉందని ఎన్‌డిఆర్ అనే సంస్థ అధ్యయనం చేసి తేల్చి చెప్పిందని మాజీ మంత్రి గుర్తు చేశారు. 362 నియోజకవర్గాల్లో 5 లక్షలకు పైగా ఓట్ల తేడా వచ్చిందని, 175 స్థానాల్లో 35,093 ఓట్లు అదనంగా లెక్కించారని తేలినట్లు చెప్పారు.

ఇక మన రాష్ట్రంలో పోలైన ఓట్ల ప్రకారం చూస్తే.. ఎంపీ సీట్లలో 14 కూటమికి, 11 వైయస్సార్‌సీపీకి రావాలని ఎన్‌డీఆర్ సంస్థ ఏకంగా ఈసీకి నివేదికను పంపిందని మెరుగు నాగార్జున ప్రస్తావించారు. ఇంత స్పష్టమైన ఆధారాలతో, సాంకేతిక అంశాలతో నివేదించినా సరే, ఎన్నికల సంఘం (ఈసీ) నోరు మెదపకపోవడం అనుమానాలను కలిగిస్తోందని ఆయన వెల్లడించారు. ఈ చర్యలన్నీ ప్రజాస్వామ్య వ్యవస్థ మీద ఉన్న నమ్మకాలను వమ్ము చేస్తాయని స్పష్టం చేశారు. ఇది ఏ మాత్రం సరైన సంప్రదాయం కాదని మెరుగు నాగార్జున తేల్చి చెప్పారు.

## మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయ దశమి శుభాకాంక్షలు

ప్రజా భూమి, రేతాడేపల్లి.



దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు.లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన అన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తిమంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని పేర్కొన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మవారి దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైయస్ జగన్ ఆకాంక్షించారు.

# రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం



ఏజెన్సీ ఏరియాలోనీ రైతులకు ఎరువులను సకాలంలో అందించాలని వైసీపీ సీనియర్ నాయకుడు, చిన్న మట్టపల్లి సర్పంచ్ పెట్టా రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది గోదావరి శబరి నదుల వరదలు సంభవించి వ్యవ సాయానికి కాలం దాటి పోయింది, ఈ సీజన్లో మిర్చి, మొక్కజొన్న, లంక పొగాకు వేసే టైం దుక్కి దున్ని యాతలు వేసే టైం లోఎరువులు కొరత వల్ల రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ అన్నారు. తక్షణమే యూరియా డి ఎ పి కట్టలు రైతులకు సకాలంలో అందించటంలో అధికారులు దీనిపైన దృష్టి పెట్టాలని ఆయన కోరారు. కోటం జయరాజు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు జే కే సి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు వితరణ







ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని బీసీ కాలనీకి చెందిన తుంగ రాంబాబు (48) అనారోగ్య సమస్యతో ఇటీవల మృతి చెందగా, ఇదే గ్రామనికి చెందిన కోట్ల లక్ష్మణరావు (55) పాము కాటుకు గురై మరణించగా, ఈ ఇద్దరి కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, టిడిపి నాయకులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఒక్కో కుటుంబానికి జె కె సి టీ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు నగదు వితరణను శుక్రవారం అందించారు. విలీన నాలుగు మండలాల్లో బాధిత కుటుంబాలను ఆదుకోవటంలో జెకెసీట్రస్ట్ ఎండీ, ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ ముందుండి ఆదుకుంటున్నారని, ఎక్కడ ఏ విపత్తు సంభవించి పేద ప్రజలకు నష్టం వాటిల్లినా, అగ్ని ప్రమాదాలు జరిగినా నేను ఉన్నాను అంటూ ముందుకు వస్తూ ఆయన చేస్తున్న విశిష్ట సేవలు మరువలేనివి అని స్థానిక ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముత్యాల రామారావు, బొర్ర నరసింహారావు, రహీం ,శేఖర్, ఆదినారాయణ, సూరి ,రాజు ,శంకర్, బింగి విష్ణుమూర్తి, గడ్డం కృపారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# 16న సుక్మాలో 5 రాష్ట్రాల జర్నలిస్టుల సమావేసాన్ని విజయవంతం చేయాలి




ప్రజాభూమి, వి.ఆర్.పురం

ఆగస్ట్ నెలలో, దంతేవాడలోని సౌత్ బస్తర్‌కు చెందిన ప్రముఖ జర్నలిస్టులు బప్పి రాయ్, శివేందు, త్రివేది, సుక్మాకు చెందిన జర్నలిస్టులు మనీష్ సింగ్, ధర్మేంద్ర సింగ్‌లు కుట్రలో చిక్కుకుని ఏపీ సరిహద్దులోని చింతూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అరెస్టు చేయబడ్డారు. కుట్ర పూరితంగా అరెస్ట్ కాబడిన జర్నలిస్టుల కేసును సీబీఐ తో విచారణ జరిపించాలని కోరుతూ, జర్నలిస్టుల ఐక్యతను చాటటం కోసం ఈనెల 16న సౌత్ బస్తర్‌లోని సుక్మాలో మధ్యాహ్నం 12 గంటలకు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర 5 రాష్ట్రాల జర్నలిస్టుల సమావేశంలో జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని, ఉమ్మడి బస్తర్ జర్నలిస్టు పోరాట కమిటీ బస్తర్ డివిజన్ జర్నలిస్ట్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బస్తార్ డివిజన్ జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని బలోపేతం చేయడానికి, బస్తర్ జర్నలిస్టుల భద్రత న్యాయం కోసం మన గొంతును పెంచడానికి మీరు ఈ చారిత్రాత్మక ఉద్యమంలో చేరాలని వారు అభ్యర్థించారు. మీ మద్దతుతో మాత్రమే ఈ ఉద్యమం విజయవంతం అవుతుంది, మేము సత్యం న్యాయం దిశలో ఒక అడుగు ముందుకు వేయగలుగుతామనీ అందుకే ఈ జర్నలిస్టుల ఉద్యమంలో ఐదు రాష్ట్రాల జర్నలిస్టులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పశువుల అక్రమ తరలింపుపై కేసు నమోదు

## - వాహనాన్ని చీజ్ చేసి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు
## - ఎస్సై కెవి రామారావు







ప్రజాభూమి ,వేలేరుపాడు

పశువులను అక్రమంగా, అతి క్రూరంగా వ్యాన్ పై నిర్బంధించి తరలిస్తున్న వాహనంతో పాటు నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కెవి రామారావు తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మేడిపల్లి వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఓ వ్యానులో ఏ విధమైన పత్రాలు లేకుండా రెండు ఎద్దులను మూతులు, కాళ్లు కట్టేసి అతి క్రూరంగా మేత, నీళ్లు పెట్టకుండా తరలించడాన్నీ గమనించి వ్యాన్ తో పాటు ఆ ఎద్దులను హింసలు గురిచేసి అక్రమంగా తరలించే నలుగురు వ్యక్తులైన, ఎండి అహ్మద్, నరదాల వెంకటేశ్వరరావు, ఎస్కే షాయక్, సయ్యద్ సమీర్ అను వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. సంబంధిత సెక్షన్ల పై కేసు నమోదు చేసి ఏపీ 39 టి ఈ 4752 నెంబర్ గల వ్యాన్ ను చీజ్ చేయటం జరిగిందని తెలిపారు. ఇకపై అక్రమంగా పశువులను తరలించిన, హింసించిన తగు చర్యలు తీసుకొని ఉన్నట్లు ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దానియేలు, సిబ్బంది ఉన్నారు.

# జయ జయహే.. మహిషాసుర మర్దిని.. రమ్యక పర్దిని శైలసుతే...



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

జయ జయహే మహిషాసుర మర్దిని... రమ్యకపర్ధిని శైలసుతే... అంటూ భక్తుల ప్రార్ధనలతో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వేదికలు మారుమోగాయి. దేవి శరన్నవరాత్రి మహోత్సవాల తొమ్మిదవ రోజు శుక్రవారం మహర్నవమి సందర్భంగా అమ్మవారు మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక వ్యాపారి దాసరి సురేష్, హుస్సేని దంపతులు అమ్మవారికి పుష్పాలంకరణ, నూతన వస్త్ర బహుకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం, సాయంత్రం కుంకుమ పూజలు నిర్వహించి, లలితా సహస్రనామ పారాయణం, ఆధ్యాత్మిక భక్తి గీతాలాపన చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిపించారు. ఈ కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

## ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్..

ప్రజా భూమి, ఏలూరు



చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచే విజయదశమి వేడుకలను ఆనందోత్సాహాలతో ప్రజలంతా జరుపుకోవాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆకాంక్షించారు .. దుర్గామాత ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు..గత వైకాపా ప్రభుత్వ పాలకుల వైఫల్యాలు, అరాచకాలతో అవస్థలు పడిన రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టడంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ సారధ్యంలో సాంత్వన చేకూరిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు..రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు కూటమి ప్రభుత్వం సమర్ధవంతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే దిశగా అడుగులు వేస్తుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ భరోసా కల్పించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రజలు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవం

## బాలికలకు ఆత్మ గౌరవం ఇవ్వాలని రావి ఆకులపై చిత్రాలతో రావికంపాడు విద్యార్థినులు వేడుకోలు







ప్రజాభూమి, కామవరపుకోట

మహిళల ఆత్మగౌరవం కాపాడడం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు 11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించిందని రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా గౌడ్స్ మేనేజర్ బిరుదు గడ్డ నాగేశ్వరరావు అన్నారు. 2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడింది. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు (విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం)పై, వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం, పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా కామవరపుకోట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడుకు చెందిన విద్యార్థులు వేముల తేజ భవాని, ఇనపాల హారిక, ఐనపర్తి లీఫ్ కటింగ్ ఆర్ట్ ద్వారా బాలికలను లింగ వివక్షతో చూడవద్దని, స్వేచ్ఛగా చదవనివ్వాలని, గర్భస్థ శిశువుగా ఉండగానే చంపొద్దని అందరిని వేడుకునే విధంగా రావి ఆకులపై చిత్రాలు చిత్రించారు. ఈ చిత్రాలు పలువురిని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అన్నారు.

# తొమ్మిదవ రోజు మహిషాసుర మర్దిని గా దర్శనమిచ్చిన అమ్మవారు





ప్రజాభూమి, వి.ఆర్.పురం

మండలంలోని విఆర్ పురం వడ్డీ గూడెం రాజుపేట శ్రీరామగిరి సీతంపేట చింతరేగుపల్లి తదితర గ్రామాల్లో దేవీ నవరాత్రుల ఉత్సవాల అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తొమ్మిదో రోజు శుక్రవారం కనకదుర్గ అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈసందర్భంగా భక్తులు వేకువ జామున పవిత్ర స్నానాలు ఆచరించి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న మండపాల వద్ద ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. శరన్నవరాత్రులలో తొమ్మిదవ రోజు మహర్నవమి మహా పర్వదినం, అందుకే అమ్మవారు శ్రీ మహిషాసురమర్దినిగా దర్శనమిచ్చారు. భయాలను పోగొట్టి ధైర్యాన్నిచ్చే తల్లి మహిషాసుర మర్థినీ దేవి శరన్నవరాత్రుల్లో సింహవాహనం మీద అలీఢ పద్దతుల్లో ఒక చేత త్రిశూలం ధరించి మహిషాసురుడిని సంహరిస్తున్న రూపంతో భక్తులకు దర్శనమిస్తుంది. తలచినంతనే సమస్త భయాలను పోగొట్టి ధైర్యాన్ని, స్థైర్యాన్ని ప్రసాదించే మహిషాసుర మర్ధినీ దేవిని దర్శిస్తే సకల భయాలు తొలగిపోతాయి అని అనాదిగా వస్తున్న ఆచారం.

# దేవీ నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు శ్రీశ్రీశ్రీ మహిషాసుర మర్దిని అవతారంలో పూజలందుకున్న అమ్మవారు





ప్రజాభూమి, వేలేరుపాడు

దేవీ నవరాత్రుల్లో తొమ్మిదవ రోజు అమ్మవారు శ్రీశ్రీశ్రీ మహిషాసురి మర్దిని అవతారంలో భక్తుల నుంచి పూజలు అందుకున్నారు. ఈ విధంగా మండల కేంద్రమైన వేలేరుపాడు రుద్రం కోట భూదేవి పేట తదితర గ్రామాలలోకొలువుదీరిన అమ్మవార్లకు పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలలోని యావన్మంది భక్తులు పాల్గొని భక్త కమిటీలు పంపిణీ చేసిన పలహారాలను ఆరగించారు.

**రుద్రంకోట లో మహా అన్నదానం** : దేవీ నవరాత్రులు ముగింపు సందర్భంగా రుద్రంకోర్టులో భక్త కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులందరూ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపొందిన వారికి ఎంపీపీ చేతుల మీదుగా ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



మండలంలోని జల్లివారి గూడెం గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న కొమరం భీమ్ వాలీబాల్ టోర్నమెంట్లో గెలుపొందిన విజేతలకు ఎంపీపీ కారం లక్ష్మి చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేసారు. మొదటి బహుమతి 20 వేల రూపాయలు, కప్పు ఎంపీపీ చేతుల మీదుగా టీం కి అందించారు. రెండవ బహుమతి ఉపాధ్యాయుల బృందం పది హేను వేల రూపాయలు, కప్పు కుంజవారిగూడెం టీం కి అందించారు. మూడో బహుమతి సిపిఎం మండల కమిటీ పదివేల రూపాయలు రేగుతోట టీం కి ఇవ్వటం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీడలపై ఆశక్తి కలిగివుండాలని, గెలుపు ఓటమి సహజమేనని ఎవరు కూడా ఆధర్య పడవద్దని, చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూచాలని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉందాలని, ఆటలపై చదువులపై దృష్టి పెట్టాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, స్థానిక సర్పంచ్ సవలం. మారయ్య, ఉపాధ్యాయుల టీం నుండి భీమయ్య, నాలుగు మండలాల టీములు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.




# సామాజిక బాధ్యతగా బాలికల విద్య,హక్కుల పరిరక్షణ




ప్రజాభూమి, బుట్టాయగూడెం.

బాలికల విద్య, హక్కుల పరిరక్షణ సామాజిక బాధ్యతగా చేపట్టాలని మండల డిప్యూటీ తహసిల్దార్ పాయం రమేష్ అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కిషోర్ బాలికలు, తల్లులు, డ్వాక్రా మహిళలు అంగన్వాడీ కార్యకర్తలతో సమావేశ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డి టి పాయం రమేష్ మాట్లాడుతూ బాలికల విద్య, హక్కుల పరిరక్షణ, రక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు. బాలికల పట్ల జరుగుతున్న దారుణాలను అరికట్టాలంటే బాలికలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే మంచి పరిష్కారం అని అన్నారు. ఉన్నత విద్యలతో పాటు సాంకేతిక విద్యలు, వృత్తి, వ్యాపార రంగాలలో కూడా మహిళలకు తగిన భాగస్వామ్యం కల్పించాలన్నారు. మహిళలు, పురుషుల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని పూర్తిగా రూపుమాపాలని చెప్పారు. సమావేశంలో కిశోర బాలికలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం పద్మావతి, అంగన్వాడి సూపర్వైజర్ కె.ఝూన్సీ, వై వెంకటలక్ష్మి, పద్మావతి, పద్మజ్యోతి, అంగన్వాడి, వెలుగు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


# టి నరసాపురంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం





ప్రజాభూమి,టి.నరసాపురం.

మండల ప్రజా పరిషత్ కార్యాలయములో అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 18 సంవత్సరముల లోపు పిల్లలపై జరుగుతున్న హింస గూర్చి, రక్షణ పొందడం గూర్చి, బాల్య వివాహాల నియంత్రణ, బాలురతో సమానంగా చదవడం, చదవనివ్వడం వంటి అనేక విషయాలు తెలియజేయడం, చర్చించడం జరిగింది. ముఖ్య అతిధిగా గ్రామ పంచాయతీ సర్పంచ్ జి సునంద, రెవెన్యూ శాఖ సీనియర్ అసిస్టెంట్ బండ్రెడ్డి హరినాథ్ బాబు,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ ఎం.లక్ష్మి, జి.ఉషారాణి పిల్లలకు అనేక విషయాలు వివరించడం జరిగింది. సమావేశమునకు మండల ప్రజా పరిషత్, మండల రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంధి , అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# నేటి నుండి పాపికొండల బోట్ టూరిజం పునః ప్రారంభం





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

గత మూడు నెలలుగా నిలిచిపోయిన పాపికొండలు బోర్ టూరిజం నేటి నుంచి మండలంలోని పోచవరం బొట్ పాయింట్ వద్ద నుండి పునః ప్రారంభం అవుతుందని, పాపికొండల బోటు టూరిజం యూనియన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం రేకపల్లి బోర్డ్ టూరిజం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోటు టూరిజం కమిటీ సభ్యులు మాదిరెడ్డి సత్తిబాబు, వాళ్ళ రంగారెడ్డి, చవ్వాకుల ప్రకాశరావు మాట్లాడుతూ పర్యటక రంగంలో పాపికొండలు అత్యంత ఆహ్లాదకరమైన అనుభూతిని ఇచ్చే ఒక విహారయాత్రాన్ని అన్నారు. నాలుగు నెలలుగా ఆగిపోయిన టూరిజం నేటి నుండి ప్రారంభమవ్వటం సంతోషంగా ఉందని వారన్నారు. మొత్తం 21 బోట్లు ఉన్నాయని అందులో 9 బోట్లకు పర్యాటకానమతులు వచ్చాయని, మిగిలిన వాటికి కూడా కొద్ది రోజుల్లో అనుమతులు వస్తాయని ఆశిస్తున్నామని అన్నారు. రేపటి నుంచి పర్యాటకులు ఆన్లైన్ ద్వారా లేదా ఏజెంట్ల ద్వారా టికెట్లు బుకింగ్ చేసుకుని పాపికొండలు పర్యటించవచ్చునని అన్నారు. యూనియన్ సభ్యులు పర్యాటకుల కోసం సర్వం సిద్ధం చేశారని నాణ్యమైన సదుపాయాలు కల్పిస్తామని అన్నారు. రేపటినుండి మయూరి రామ రెండు బోర్డులు ద్వారా ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా చింతూరు ఏఎస్పి, చింతూరు ఐటిడిఏ పివో విచ్చేస్తున్నారని వారి ద్వారా టూరిజం ప్రారంభం కానున్నాయని అన్నారు. యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## గోకవరంలో దేవిచౌక్ దుర్గమ్మ ని దర్శించుకున్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం గోకవరం టౌన్ లో వెలిసినటువంటి దేవిచౌక్ దుర్గమ్మ వారిని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. అనంతరం అర్చకులు రమేష్ గారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ వారు తుమ్మలపల్లి రమేష్ గారిని సత్కరించి దుర్గమ్మ వారి చిత్రపటాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గమ్మ ఆలయ కమిటీ పెద్దలు, గోకవరం మండల జనసేన నాయకులు, గోకవరం మండల కూటమి నాయకులు పాల్గొన్నారు

## సోమాలమ్మ అమ్మవారికి పంచామృత అభిషేక హెూమం



ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రాజమండ్రి రోడ్ లో గల సోమాలమ్మ అమ్మవారి ఆలయంలో రుచి హెూటల్స్ అధినేత నాగేంద్ర చౌదరి సత్యభారతి దంపతులు శుక్రవారం ఉదయం దుర్గాష్టమి సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం హెూమం కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో దర్శనమిస్తున్నారని మహిషాసుర మరిదిని అవతారంలో ఉన్న అమ్మవారిని పూజిస్తే మనలోని భయం పోతుందని అజ్ఞానం తొలుగుతుందని ఈరోజు అమ్మవారి కి పంచామృత అభిషేకం నిర్వహించి హెూమం చేసామని అన్నారు. అదేవిధంగా గత పది రోజులుగా భవాని భక్తులు, అయ్యప్ప భక్తులు నడిచి వెళ్లే వారందరికీ మా మోహన్ కృష్ణా రెసిడెన్సి లో ఉచిత వసతి భోజనం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు నాగేంద్ర చౌదరి కుటుంబ సభ్యులు నవదీప్ వెంకట సాయి, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## రామవరం గ్రామంలో అన్నదాన సంతర్పణలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్



ప్రజా భూమి జగ్గంపేట

జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో కలిసినటువంటి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం దగ్గర జరిగినటువంటి అన్నదాన సంతర్పణ కి హాజరైన జగ్గంపేట జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్.ఈ కార్యక్రమంలో రామవరం ఎంపీటీసీ దొడ్డ శ్రీను, మొగిలి గంగాధర్, మండపాక బాపన్న దొర వేణుగోపాల్,గోకేడ ప్రసాద్,కాయల మణికంఠ,రేవూరి శ్రీనివాస్,బచ్చుల రాజు,గోకేడ రమణ,కొలిమల్ల అధియ్యా, కొలమూరి బుజ్జి, మేకా గణేష్ ఉన్నారు

## తుని మండలంలో శరన్నవరాత్రి ఉత్సవాలు కేవో మల్లవరంల్లో బోనాలు



ప్రజా భూమి తుని

సంబరం..మహా సంబరం..దసరామహెూత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.తుని మండలం కేవో మల్లవరంల్లో శర్నవరాత్రి సంబరాలు దేదీప్యమానం చేస్తున్నాయి.దసరా ఉత్సవాలతో కేవో మల్లవరం ఆద్యాత్మిక శోభతో పులకరించింది.ఈ ఉత్సవాల్లో భాగంగా ఇవాళ శ్రీ దుర్గాభవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ టీడీపీ సీనియర్ నేత చిటికెల శ్రీనివాసరావు పద్మావతి దంపతుల పర్యవేక్షణలో భోనాల మహెూత్సవం వైభవోపేతంగా జరిగింది.వందలాది మంది మహిళలు స్థానిక రామాలయం నుంచి బోనాలను ఎత్తుకుని దుర్గమ్మ గుడికి చేరుకుని అమ్మవారికి సమర్పించారు.భోనాలమహెూత్సవం జై దుర్గా నినాదాలు మార్మోగాయి

## రోడ్డు ప్రమాదంలో ఐదురికి తీవ్ర గాయాలు



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మురారి గ్రామం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది.పశ్చిమగోదావరి జిల్లా భీమవరం గ్రామానికి చెందిన దల్లి వీరబాబు కుటుంబానికి చెందిన ఐదుగురి వ్యక్తులు అన్నవరం దైవదర్శనానికి వెళ్లి ఆటోలో తిరిగి గ్రామానికి వెళుతుండగా వెనుక వైపు నుండి కియా కారు బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో తిరగబడి పల్టీలు కొట్టి , ఆటో నుజ్జు నుజ్జు అయ్యింది ఆటోలో ఉన్న ఐదుగురు వ్యక్తులకు బలమైన గాయాలయ్యాయి. వీరిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. అయితే స్థానికులు , పోలీసులు, హైవే సిబ్బంది క్షతగాత్రులను 108 అంబులెన్స్లో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు గండేపల్లి ఏఎస్ఐ శేఖర్ దర్యాప్తు చేస్తున్నారు.

## ఎవీ నగరంలో శర్నవరాత్రి వేడుకలు

### - దుర్గమ్మకు యనమల దివ్య పూజలు



ప్రజా భూమి తుని

తొండంగి మండలం ఎవీనగరం ఆద్యాత్మిక శోభతో పులకరిస్తుంది.దేవీ శరన్నవరాత్రి మహెూత్సవాలు దేదీప్యమానం చేస్తున్నాయి.శ్రదేవీభూదేవీ సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో కనుల పండుగగా జగన్మాతకు పూజాకార్యక్రమాలు కొనసాగుతున్నాయి.ఇవాళ తుని ఎమ్మెల్యే యనమల దివ్య, పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల సతీమణి విజయ లక్ష్మి దైవదర్శనంచేసుకున్నారు.దుర్గమ్మకు విశేష పూజలు గావించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు

## పంచాయతీ నిధులు దుర్వినియోగం పై వెంటనే చర్యలు తీసుకోవాలి



ప్రజాభూమి గండేపల్లి.

గత వైసిపి పాలనలో పంచాయతీ నిర్వాకం. నిధుల అవకతవకలపై చర్యలు తీసుకోవాలని జనసేన ,టిడిపి నాయకులు పలువురు వార్డు మెంబర్లు కోరారు.గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో గ్రామపంచాయతీలో నిధులు దుర్వినియోగం అయ్యాయని గ్రామానికి చెందిన జనసేన నాయకులు మేడిపోయిన శ్రీను, సత్తి సోమరాజు , పలువురు వార్డ్ మెంబర్లు విలేకరుల సమావేశం లో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ హయాంలో గెలిచిన ఉప్పలపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ గ్రామంలో ఎన్నో అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జల జీవన్ మిషన్లో భాగంగా గ్రామంలో హరిజన పేటలో డ్రైనేజీలో వేసిన మంచినీటి పైపులైను ఆ పైప్ లైన్ లో నుంచి లీక్ అవుతున్న మంచినీరు తాగవలసి వస్తుందని , కులాయి కలెక్షన్లో ద్వారా సుమారు 64 లక్షలు నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు.గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగకుండానే పంచాయతీ అధికారులు, సర్పంచ్ పనులు జరిగినట్లు బిల్లులు చేయించి డబ్బులు నొక్కేసారని పలువురు వెల్లడించారు. ఇప్పటికీ ఇక్కడ వైసిపి పాలనే నడుస్తుందన్నారు. మండల స్థాయి అధికారులు నిధులు దుర్వినియోగంపై ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో అన్ని సాక్షాలతోనూ కలెక్టర్కు ఫిర్యాదు చేశామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నుంచి దీనికి కారకులైన వారి వద్ద నుండి నిధులు రికవరీ చేసి వారి పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో టిడిపి నాయకులు అడబాల సత్యనారాయణ మూర్తి వార్డు మెంబర్లు తలాటం సూరిబాబు కుక్కల రాజు అంకం హెూమ్ కృష్ణ దూది శ్రీను జిల్లా మాల మహానాడు సెక్రటరీ నూకతట్టు రమణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద కుంకుమ పూజలు



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మల్లేపల్లి జాతీయ రహదారి వంతెన ప్రక్కన ఇనకోటి వెంకటేశ్వరరావు స్థలంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దుర్గమ్మ అమ్మవారికి ప్రీతికరమైన రోజు మహర్నవమి శుక్రవారం నాడు ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమం గ్రామ పురోహితులు చింతా అరుణ్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అమ్మవారి యొక్క అనుగ్రహంతో గ్రామంలో ఉన్న 18 మంది పెద్దపెద్ద పేరంటాళ్లను కూర్చోబెట్టి వాళ్ళందరికీ పూజ చేయించి సువాసిని పూజ జరిపించారు. రెండు సంవత్సరాలు మొదలుకొని 10 సంవత్సరాల వయసు కలిగిన చిన్న పిల్లలకు కుమారి పూజ జరిపించారు. అదేవిధంగా మహిళల కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ దొమ్మా శ్రీను వెలిది సుబ్రహ్మణ్యం,అడబాల గంగారావు,పడాల శ్రీను,ఉండమట్ల వెంకటేశ్వరరావు,శ్రీను, త్రిమూర్తులు, ఇనకోటి భాస్కరరావు, నరవ శ్రీను, వెలిది వెంకట్రాజు, వెలిది చిన్ని, తమటం ప్రసన్న, అంకం శ్రీను, సోమిశెట్టి శ్రీను,దుర్గమ్మ ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు


## ఓ రైతు స్పందన పిర్యాదుతో దిగి వచ్చిన అధికారులు

### ఆంధ్రా మినరల్స్ భూ కబ్జా ఆరోపణ పై డంపింగ్ యార్డు విచారణ.

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు మండలం వంతాడలో జరుగు తున్న మైనింగ్ కార్యకలాపాలకు ల్యాటరైట్ (ఎర్రమట్టి) తోలకాలకు కొండ దిగువన డంపింగ్ యార్డ్ ఆరెళ్ళదార వద్ద పెట్టారు. కొంత మంది రైతుల వద్ద భూమీ కొనుగోలు చేశారు.అయితే ఓ రైతు పంట భూమి కబ్జా చేశారని ఆరోపణ తో ఈ ల్యాటరైట్ నిర్వాహకులు ఆంద్రా మినరల్స్ యాజమాన్యం పై స్పందనలో పిర్యాదు చేశారు.స్పందనలో కలెక్టరుకు పిర్యాదు తో అధికార గణం విచారణకు శుక్రవారం వచ్చారు.పెద్దాపురం ఆర్డి ఓ ప్రత్తిపాడు ఎమ్. ఆర్. ఓ వచ్చి పరిశీలించారు.కానీరైతుకు ఎటువంటి న్యాయం జరిగే పరిస్థితి వారి పర్యటనలో కనిపించినట్లు విమర్శలు వచ్చాయి .ఈ ఎర్రమట్టి తోలకం వల్ల పంటలు పాడవుతున్నాయని రైతులు మొర పెట్టుకున్నా, వచ్చిన అధికారులు వాహనాలు సౌండ్ లో కలిసి పోయాయి గానీ, రైతు గోడును పట్టించుకున్న పాపాన ఆ అధికారుల వైనం



కొట్టొచ్చినట్టు కనిపించింది. వచ్చారమ్మా వెళ్ళారమ్మా అన్న చందాన వారి పర్యటన కొనసాగినట్లు ప్రజలు రైతు ఆరోపించారు.

## అపర్ణ అమ్మవారికి గాజులతో అలంకరణ

ప్రజాభూమి, గొల్లప్రోలు



శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామంలో వేంచేసియున్న అపర్ణ అమ్మవారిని 10వేల గాజులతో అలంకరణ చేశారు. శుక్రవారం శరన్నవరాత్రి ఉత్సవాల్లో 9వ రోజు అపర్ణ అమ్మవారు రాజరాజేశ్వరిగా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి ప్రభాకర శాస్త్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అలాగే ఆలయంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. గొల్లప్రోలు పట్టణ పరిధిలోని కరణంగారి తోట వీధి, పాత బస్టాండ్ వద్ద గల విజయ దుర్గ అమ్మవారి ఆలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కృష్ణుడి గుడికి మైక్ సెట్ బహుకరణ



ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ రోడ్ లోని గ్రామపంచాయతీ కార్యాలయం పక్కన ఉన్న కృష్ణుడు గుడికి 20, 000 రూపాయలు విలువగల మైక్ సెట్. కీర్తిశేషులు వైబోగులబొబ్బిలి గారి జ్ఞాపకార్థం వారి మనవళ్లు అందరూ కలిసి గుడికి మైక్ సెట్ అందించడం జరిగింది. సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం మాజీ అధ్యక్షులు వైబోగుల కొండబాబు యాదవ్ మాట్లాడుతూ జగ్గంపేట యాదవ సంఘం అధ్యక్షుడు మోరుకుర్తి రాజు యాదవ్ ఆధ్వర్యంలో దసరా శరన్నవరాత్రి పురస్కరించిన శ్రీకృష్ణ ఆలయానికి మైక్ సెట్ మా తాత గారి జ్ఞాపకార్థం వారి మనవళ్లు అందరూ కలిసి అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులుమోరుకుర్తి రాజు యాదవ్, సంఘం మాజీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, లోడగల రాంబాబు, ప్రకృతి రాంబాబు, పల్లా వీరబాబు, వైభోగుల ఆదిబాబు, ఈగల కాటన్న, మజ్జి బాలకృష్ణ, వైభోగమే తాతమ్మ పాల్గొన్నారు.

## అల్లిపూడిలో బోనాల జాతర

### అట్టహాసంగా దసరా ఉత్సవాలు

ప్రజా భూమి కోటనందూరు

ఉత్సవం..మహెూత్సవం.దసరాసంబరాలుఅంబరాన్నం టుతున్నాయి. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం అల్లి పూడి గ్రామ ఇలవేల్పు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీదర్గమ్మ శర్నవరాత్రి మహెూత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.ఇవాళ మహిషాసుర మర్ధిని అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చిన దుర్గమ్మకు భక్తులు బోనాలు సమర్పించారు.భారీ సంఖ్యలో రామాలయానికి వచ్చిన మహిళా భక్తులు నెత్తిన బోనాలు ధరించారు.అక్కడ్నుంచి దుర్గమ్మ గుడికి పురవీధుల గుండా భోనాల మహెూత్సవాన్ని నిర్వహించి బోనాలను అమ్మవారికి సమర్పించారు



## బద్రవరంలో కన్నుల పండుగగా దుర్గాదేవి పూజ

### దుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎమ్మెల్యే సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం భద్రవరం గ్రామంలో కొలువైయున్న దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసుర మర్దిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కు టిడిపి నాయకులు జిగటాపు సూరిబాబు, ఘన స్వాగతం పలికారు. గ్రామ మహిళలు భక్తులు చేపట్టిన బోనాలు సంబరాలలో ఎమ్మెల్యే సత్యప్రభ పాల్గొన్నారు.

మహిషాసుర మర్దిని రూపంలో దర్శనమిచ్చిన దుర్గాదేవికి ఎమ్మెల్యే సత్య ప్రభ ప్రత్యేక పూజలు చేపట్టారు. దుర్గ దేవి పూజ కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి బుజ్జి ఎంపీటీసీ కొప్పుల బాబ్జి ఎన్డీఏ పార్టీ శ్రేణులు భక్తులు పాల్గొన్నారు.



ప్రజాభూమి | రాజమహేంద్రవరం,

## మంత్రి సుభాష్ రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు!

ప్రజాభూమి, రామచంద్రపురం



విజయదశమి సందర్భంగా తెలుగు ప్రజలకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈమేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ దసరా పండుగ భక్తుల్లో ఆనందోత్సహాలను నింపుతుందన్నారు. అంతిమంగా చెడుపై మంచి విజయం సాధిస్తుందని ఈ పండుగ సందేశాన్ని ఇస్తుందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో తెలుగు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.సకలజనుల సమస్తసంకల్పాలను కరుణామయురాలైన కనకదుర్గమ్మ తల్లి సంపూర్ణంగా సిద్ధింపజేయాలని ఆశిస్తూ విజయదశమి శుభాకాంక్షలను మంత్రి సుభాష్ తెలిపారు.

## జిల్లా ప్రజలను దసరా శుభాకాంక్షలు : కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



దసరా వేడుకలు సందర్భంగా జిల్లా ప్రజలందరికీ దసరా పండుగ విజయదశమి శుభాకాంక్షలు తెలియ చేస్తూన్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని నవరాత్రుల సందర్భంగా ప్రతి ఇంతా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని, జిల్లా ప్రజలు అందరిపై దుర్గా దేవి కృపా కటాక్షాలు ఉండాలని అమ్మవారిని కోరడం జరిగిందన్నారు. శక్తికి ధైర్యానికి ప్రతీక అయిన అమ్మవారి అవతారాలను నుంచీ స్పూర్తి పొందాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మతం పేరుతో రాజకీయాలు చేస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదు

## మతోన్మాదం అభివృద్ధి నిరోధకుల సృష్టి





ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

దేశ ఐక్యతకు సమగ్రతకు అతిపెద్ద ప్రమాదాల్లో మతోన్మాదం ఒకటని దీనిని ప్రజలందరూ గమనించాలని నేటి పాలకులు మతం పేరుతో రాజకీయం చేస్తున్నారని దీనిపై సిపిఐ రాజకీయ సైదాంతిక సాంస్కృతిక సామాజిక పోరాటం కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు పిలుపునిచ్చారు.శుక్రవారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయిల్ ,క్లాత్ ,ఆర్టీసీ సెక్షన్ల సిపిఐ శాఖ సమావేశం బల్లిన రాము అధ్యక్షతన జరిగింది

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ మతోన్మాదం అభివృద్ధి నిరోధికుల సృష్టి అని అది దేశ రాజకీయాల లౌకిక స్వభావాన్ని తునాతునకలు చేస్తుందని మధు అన్నారు 2002లో ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా గుజరాత్ సామూహిక హత్యాకాండ సంఘ్ పరివార్ ఆచరిస్తున్న మతోన్మాద ఎజెండా వికృత రూపాన్ని మనకు బట్టబయలు చేసిందని మధు తెలిపారు లౌకికవాదం భారతదేశ నిర్దిష్ట మైనదని నిజమైన నిలకడైన లోకృతత్వం అంటే అర్థం మతాన్ని రాజకీయాలనుండి రాజ్యం నుండి వేరు చేయడం అని ఆయన అన్నారు

ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో, లౌకికవాదం ను పరిరక్షించడంలో సీపీఐ శ్రేణులు కృషి చేయాల్సిన అవసరముందన్నారు బీజేపీ నుండి దేశాన్ని కాపాడేందుకు మనం నడుంబిగించాలని అన్నారు ఈ సమావేశములో జట్లసంఘు అధ్యక్షులు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కె రాంబాబు, నగర కార్యదర్శి వి కొండలరావు, జట్ల సంఘము కార్యదర్శి సప్పా రమణ, దేముడు బాబు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు

## నవ వధువుకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా రూ.20 వేల సాయం



ప్రజా భూమి జగ్గంపేట

పేద కుటుంబాలలో ఆడబిడ్డలకు వివాహం జరిపించే సమయంలో తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని లక్ష్యంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం ఆనందంగా ఉందని జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి అన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జగ్గంపేట మండలం మామిడాడ గ్రామంలో మడికి ఎలిసమ్మ కుమార్తె చిన్నాలు వీధి చంటిబాబు వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణి నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆ ఆరోపణల్లో వాస్తవం లేదు!

ప్రజాభూమి, రామచంద్రపురం



బాస్కెట్బాల్ అసోసియేషన్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ పై ఇటీవల కొందరు చేసిన ఆరోపణలన్నీ అవాస్తవాలని వాటిలో వాస్తవం లేదని రాష్ట్ర అధ్యక్షులు చంగల్ రాయ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి తదితరులు ఖండించారు శుక్రవారం కృత్తివేంటి రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిఎంసి బాలయోగి జ్ఞాపకార్థం జరుగుతున్న 9వ సబ్ జూనియర్స్ పోటీల వేదికపై ఈసంధర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ 17 మంది నకిలీ జనన ధ్రువ పత్రాలు అన్నది అవాస్తవమన్నారు వారు ఆరోపించిన 2017లో జిల్లా జనరల్ సెక్రెటరీగా పిఠాపురాని చెందిన ఉపేంద్ర ఉన్నారని అన్నారు ఆయనే వాటిని వెరిఫికేషన్ చేయాలన్నారు జనన ధ్రువ పత్రాలు అనేవి తల్లిదండ్రుల అఫీడవిట్ సమర్పిస్తేనే చెల్లు తాయని అసోసియేషన్కు ఎటువంటి సంబంధం లేదని పేర్కొన్నారు 2017 -18 లో వచ్చిన అడ్వాన్స్ సొమ్ము సొంతానికి ఖర్చు పెట్టారని ఆరోపించారని ఆడిట్ సక్రమంగా సమర్పించకపోయినా ఎటువంటి పొరపాటు చేసి ఉంటే బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా తమ అసోసియేన్ కు ప్రతి ఏటా గుర్తింపు ఇవ్వదని ఇది గమనించాలన్నారు. ప్రతి ఏటా మా యాక్టివిటీస్ ఏమీ ఆగలేదని చెప్పారు 13 జిల్లాల్లోనూ యధావిధిగా అటల పోటీలు కొనసాగుతూ జాతి స్థాయిలో పోటీలకు క్రీడాకారులు వెళ్తున్నారని అది వారు గమనించాలని అన్నారు గుంటూరులో ఒకసారి నాగార్జున యూనివర్సిటీలో ఒకసారి వారి గుర్తింపు లేని అసోసియేషన్ ద్వారా రెండుసార్లు పోటీలు నిర్వహించి జాతీయ స్థాయికి క్రీడాకారులను పంపలేకపోయారని ఈసంధర్భంగా వారు ఆరోపించారు .గతంలో ఎన్నో కేసులు పెట్టాలని చూసారని అలాగే కోర్టుకు వెళ్లాలని చూసారని అవి చెల్లవని చెప్పడంతో ఏమీ చేయలేకపోయారని పేర్కొన్నారు .ఇటువంటి ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ రావడం సహజమేనని అయితే ఇటువంటి వాటికి ఖండనలు ఇచ్చుకుంటూ పోతే క్రీడాకారుల పైన ప్రభావం పడుతున్న కారణంగా తాము ఖండన ఎప్పుడు ఇవ్వలేదని గత పదిహేళ్లుగా మొదటిసారిగా ఈ ఖండన ఇస్తున్నట్లు చెంగల రామ నాయుడు వివరించారు .అసోసియేషన్లపై ఎటువంటి ఆరోపణలు వచ్చినా ఆ ప్రభావం క్రీడాకారులపై చూపుతున్న కారణంగా అవాస్తవాలు నమ్మవద్దని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ బాలికల దినోత్సవ శుభాకాంక్షలు

### స్త్రీ శక్తి కి రూపం... బాలికలకు రక్షణ కలిపిద్దాం.. చదివిద్ధాం

### ఆడపిల్లల పరిరక్షణ, రక్షణ మనందరి బాధ్యత

### - కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి, రాజానగరం,




భవిష్యత్తు కోసం అమ్మాయి దృష్టి సారించాలనే నినాదంతో ఈ ఏడాది అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతోందని జిల్లాలో కలెక్టరు పి ప్రశాంతి పేర్కొన్నారు.రాజానగరం ఐ సి డి ఎస్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవ కార్యక్రమానికి కలెక్టరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభకు రాజానగరం సర్పంచ్ కుందేటి ప్రసాద్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, విజయదశమి పండుగ వేళ అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరుపుకోవడం కాకతాళీయం అయినా, దసరా నవరాత్రులలో అమ్మవారిని వివిధ అవతారాల్లో పూజించుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. ధైర్య లక్ష్మీ , ధన లక్ష్మి , విద్యాలక్ష్మి, , విజయ లక్ష్మి, సౌభాగ్య లక్ష్మీ, సంతాన లక్ష్మి, ధాన్య లక్ష్మి, రాజ్య లక్ష్మి గా ఎనిమిది రూపాల్లో కొలుచుకోవడం జరుగుతోందనీ అన్నారు. ఆడపిల్లల రక్షణ మనందరిపై ఉన్న సామాజిక బాధ్యత గా పేర్కొన్నారు. బాలికల హక్కులను పురుషులతో సమానంగా పరిరక్షణా చర్యలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. అందుకోసం ఈరోజు ను నిర్ణయించి అందరూ మాట్లాడుకునేలా చెయ్యడం, ఒక వేదికగా ఏర్పాటు చేసుకుని వేడుకను ఘనంగా నిర్వహిస్తునట్లు తెలియ చేశారు. ఈరోజు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శక్తి స్వరూపిణి గా , మన సంస్కృతికి చిహ్నంగ బాలికల ప్రదర్శన ఆకొట్టుకుందని అన్నారు. ధైర్యం, సాహసం, దూకుడు, శక్తి స్వరూపిణి కొలవడం జరుగుతోందని అన్నారు. శక్తికి ప్రతి రూపంగా స్త్రీని కొలవడం జరుగుతోందని, ఐతే ఆడపిల్లలు పట్ల వివక్ష ధోరణిని విడనాడాలని కలెక్టరు పిలుపు నిచ్చారు. నిర్భయంగా స్వేచ్ఛగా మన భావాలను వ్యక్తం చేసినప్పుడే సామాజిక పరంగా స్త్రీలు ముందడుగు వెయ్యడం సాధ్యం అవుతుందని కలెక్టరు ప్రశాంతి పేర్కొన్నారు. సమాజంలో స్త్రీల పట్ల, బాలికల పట్ల ఉన్న వివక్ష లేకుండా భవిష్యత్తు తరాల మహిళలకు ఇక్కడి నుంచే ప్రారంభ అడుగులు వేద్దాం అని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు జె . రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, బాలికల హక్కులను కాపాడడం కోసం, పరిరక్షణా చర్యల్లో భాగంగా ఎన్నో కార్యక్రమాలని చేప్పట్టడం జరుగుతున్నట్లు తెలిపారు. బాలుర తో పాటుగా బాలికలకు సమాన హక్కులు ఉన్నాయని, వాటిని పరిరక్షించే విషయంలో తల్లితండ్రులు వివక్ష లేకుండా వ్యవహరించాలని సూచించారు.జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారి కే విజయ కుమారి మాట్లాడుతూ, “ భేటీ బచావో – భేటీ పచావో “ నినాదంతో బాలికల రక్షణ, బాలికలను చదివిద్దాం అనే విధానంలో ఎన్నో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతొందన్నారు. బంగారు కొండ ప్లస్ కార్యక్రమం ద్వారా బాలిక ల, చిన్నారుల లో పౌష్టికాహార లోపం, వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, బలహీనంగా ఉన్న వారిని సాధారణ స్థితికి తీసుకుని వొచ్చి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.జిల్లా పాఠశాల విద్యా అధికారి కె వాసుదేవ రావు మాట్లాడుతూ, విద్యా ను ప్రతి ఒక్కరూ తప్పకుండా అభ్యసించాలని, ఆడపిల్లలే కదా నిర్లక్ష్యం వహించి స్కూలు కు పంపకపోతే అది నేరంగా పరిగణించే అవకాసం ఉన్నారు. ప్రాథమిక విద్య పిల్లల హక్కు ను పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలు ప్రదర్శించిన అష్ట లక్ష్మీ నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో రాజానగరం సర్పంచి కుందేటి ప్రసాద్, పిడి ఐ సి డి ఎస్ కే. విజయ కుమారి, డి ఈ వో కే. వాసుదేవ రావు, రాష్ట్ర మాహిళా కమీషన్ సభ్యులు జె. రాజేంద్ర ప్రసాద్, తహసిల్దార్ ఎమ్. లక్ష్మీ లావణ్య, సిడిపివో టి. నాగమణి, స్థానిక ప్రజాప్రతినిధులు, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## పీ.డీ. ఎస్ .యు 50 వసంతాల పోస్టర్స్ ఆవిష్కరణ

### ఆనంద నిలయం వార్డెన్ లోవరాజు ఆవిష్కరించారు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ స్థానిక ఆనంద నిలయం హాస్టల్లో పి. డి. ఎస్. యు 50 వసంతాల సభలు పోస్టర్స్ ఆవిష్కరణ నిర్వహించారు. కాకినాడ స్థానిక ఆనంద నిలయం హైస్కూల్ హాస్టల్ లో వార్డెన్ వి.లోవరాజు, మాజీ పిడిఎస్యు నాయకులు కోనసీమ జిల్లా ఎస్సీ, ఎస్టీ. టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగబత్తుల శ్రీనివాస్, యుటిఎఫ్ రామచంద్రపురం టౌన్ అధ్యక్షులు వీరేంద్ర ఆవిష్కరించారు . పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి సిద్ధూ తదితరులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1974 అక్టోబర్ లో ఏర్పడిన పిడి ఎస్ యు 2024 అక్టోబర్ నాటికి 50 ఏళ్ళు నిండిన సందర్భంగా దేశ వ్యాప్తంగా విప్లవ విద్యార్థి ఉద్యమాల స్పూర్తిని గుర్తు చేసుకుంటూ భవిష్యత్తు ఉద్యమం కర్తవ్యాలను రూపొందించుకునే లక్ష్యంతో సభలు సమావేశాలు నిర్వహించాలని విద్యార్థి లోకానికి పిలుపు ఇచ్చారు. శాస్త్రీయ విద్య లక్ష్యంగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని లేని పోరాటాలను పిడి ఎస్ యు నిర్వహించింది. ఉద్యమానికి పునాది రాయిగా ఉస్మానియా అరుణ తార అణు భౌతిక శాస్త్రంలో గోల్డ్ మెడలిస్ట్ జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, వరహాలు, రంగవల్లి, నీలం రామచంద్ర రెడ్డి, చేరాలు చాంద్ పాషా, కోలా శంకర్, శ్రీపాద శ్రీహరి వంటి నేతలను రాజ్యం, మతోన్మాద శక్తులు కలిసి హత్య చేసాయి. ఉద్యమాలను అణచివేయాలని ప్రయత్నించినా విద్యార్థులు మరింత ఉత్తేజంతో పనిచేసారు. ఆనాటి శ్రీకాకుళ, గోదావరి లోయ, నక్సల్ బరి మరియు ప్రపంచ వ్యాప్తంగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల ప్రేరణతో దోపిడీ, పీడన లేని సమాజం కోసం విముక్తి పోరాటాల్లో ప్రగతిశీల విద్యార్థులు ఉద్యమాల వైపు అడుగులు వేసారు. భారతదేశంలో బ్రిటీష్ వారు ప్రవేశపెట్టిన మెకాలే విద్యా విధానమే నేటికీ కొనసాగుతుంది అని మోడీ ప్రకటించి అశాస్త్రీయమైన, హేతుబద్ధత లేని పుక్కిటి పురాణాలతో నిండి వున్న నూతన జాతీయ విద్యా విధానం తీసుకొచ్చారు. తార్కిక జ్ఞానం లేని చిలక జ్యోతిష్యం, వాస్తు శాస్త్రాలను సిలబస్ గా తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలను బ్రాహ్మణ అగ్రహారాలుగా మారుస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అందరికీ అందుబాటులో ఉండే విద్య కొరకు ఏర్పడిన పిడిఎస్ యు తమ లక్ష్యానికి అనుగుణంగా రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుంది. 50 వసంతాల సందర్భంగా విద్యార్థులను చైతన్యం చేయడానికి కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, ఈశ్వర్ , కిషోర్ ,యశ్వంత్ , ప్రసాద్ పాల్గొన్నారు.

## కీళ్ళవాతం బాధితురాలికి ఇంజక్షన్లు అందచేత

- బాధితులను పెద్ద మనసుతో దాతలు ఆదుకోవాలి
- అంతా కలిసి ఆరోగ్య రాజమహేంద్రవరాన్ని సాకారం చేద్దాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి, రాజమహేంద్రవరం :



కీళ్ళవాతంతో బాధ పడుతున్న చదలవాడ మేరీ అనే 32 ఏళ్ళ మహిళకు చేయించాల్సిన రూ. 30 వేలు విలువ చేసే రెండు ఇంజెక్షన్లను జైన్ సేవా సమితి అందచేయడం పట్ల రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) కృతజ్ఞతలు తెలిపారు. ఆ రెండు ఇంజక్షన్లు తిలక్ రోడ్డులోని కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ బాధితురాలికి అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ మహిళకు ఉన్న ఆరోగ్య సమస్యకు రెండు నెలలకు ఒకసారి రూ.30 వేలు ఖర్చు చేసి ఇంజెక్షన్లు చేయించాల్సి ఉందని, ఇది ఎన్టీఆర్ వైద్య సేవలో వర్తించదని చెప్పారు. తన దృష్టికి వచ్చిన మేరీ సమస్యను వెంటనే జైన్ సేవా సమితి దృష్టికి తీసుకు వెళ్ళి అభ్యర్థించగా వారు వెంటనే స్పందించి వారి సభ్యుల ద్వారా సేకరించి ఇంజెక్షన్లు బాధితురాలికి అందించారని వివరించారు. మూడు నెలల తర్వాత మళ్ళీ రెండు ఇంజెక్షన్లు చేయించాల్సి ఉందని అవి భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా సేకరించి ఇస్తామని తెలిపారు. అలాగే పెన్షన్లు రాక ఇబ్బందిపడుతున్నవారు చాలామంది ఉన్నారు. ప్రభుత్వపరంగా అందే సంక్షేమం అందుతూ ఉంటుందన్నారు. అవసరమైన వారికి విద్య, వైద్యం, పెన్షన్లు ప్రభుత్వపరంగా అందించడానికి తాము కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వపరంగా నిర్ణయాలు జరిగేలోపు అర్హులైనవారికి సహాయం అందించేందుకు నగరంలోని సంపన్నులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. మేరీ ఆరోగ్యం రెండు సిట్టింగుల్లో కుదుటపడాలని కోరుకుంటున్నామన్నారు. నగరంలోని సంపన్నులు పెద్ద మనసుతో ముందుకు వచ్చి వారి పరిధిలోని బాధితులకు సహాయం చేయాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. అత్యవసరంగా అవసరమైన వారికి దాతలు సహాయం చేయాలన్నారు. ఆరోగ్య రాజమహేంద్రవరాన్ని సాకారం చేసేందుకు ప్రభుత్వంతో పాటు దాతలు కూడా సహకరించాలని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ కార్యక్రమంలో అనూప్ జైన్, పి అలివేలు, ప్రియ పొలిశెట్టి, కర్రి కాశి, మొకమాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


అక్టోబర్,



ప్రజాభూమి
అనంతపురము /కాకినాడ

# హామీలను నేరవేర్చలేని కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి ,వేముల



ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చక పోవడం దారుణమని పులివెందుల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ధృవకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం వేములమండల గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తల కలిసి కాంగ్రెస్ పార్టీ పటిష్టతపై పులివెందుల ఇంచార్జ్ ధృవకుమార్ రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో నిలిచి పోయిన అభివృద్ధి పనులను కూడ వేగవంతం చేసేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పులివెందుల నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగే విధంగా టిడిపి నేతలు కూడ దృష్టి పెట్టాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి గత పూర్వ వైభవం వచ్చేందుకు కాంగ్రెస్ నేతలు అందరూ కూటమి ప్రభుత్వం చేస్తున్న వైపాళ్యాలను ప్రజలకు తెలియ జేసి వారిని చైతన్య వంతులను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో మంచి స్పందన ఉందని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను నేర వేర్చక పోతే ప్రజలు కలిసి బుద్ధి చెప్తారు పిసిసి ఛీఫ్ షర్మిలా రెడ్డి, పిసిసి రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి, కడప జిల్లా అద్యక్షురాలు విజయజ్యోతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికులుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేముల నాయకులు మాబు, సాధకభి తదితరులు పాల్గొన్నారు.

ఈ విజయదశమి అన్నింటా మీకు విజయాలు తేవాలి

# చెడుపై ఎప్పటికీ మంచి విజయం సాధిస్తుంది : ఎమ్మెల్యే దగ్గుపాటి

## నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



ప్రజాభూమి, అనంతపురము

అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలందరికీ ఈ విజయదశమి అన్నింటా విజయాలు తీసుకు రావాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. విజయదశమిని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలకు ఎంఎల్ఏ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం ఆయన పలుచోట్ల ఆయుధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ, లోక కంతకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమ అన్నారు. దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి వేడుకలు అత్యంత వైభవంగా నగరంలో జరుగుతున్నాయన్నారు. ఆ జగన్మాత ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని.. సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలని కోరుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనిస్తోందని.. రానున్న రోజుల్లో ప్రజలందరికీ మంచి జరిగే కార్యక్రమాలు మరిన్ని ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

# మంత్రి పార్థసారథిని సత్కరించిన ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్

ప్రజాభూమి,అమరావతి

రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం తన ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్(రి. నెం.312/2024) రాష్ట్ర ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు, స్మాల్ పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని స్మాల్ దినపత్రికలు,పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలే కాకుండా విలేకర్లకు ఇంకా ఏ విధంగా మేలు చేయాలనే విషయాలపై ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.

### ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ ను కలసిన అసోసియేషన్ ప్రతినిధులు:

అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమాచార,పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రెటరేట్ లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్ మెంట్ సదుపాయం కల్పించాలని, తెలంగాణలో మాదిరిగా వార,పక్ష,మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు.దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.మంత్రి పార్థసారథిని,డైరెక్టర్ హిమాంస శుక్లా ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్,నందిగం కోటేశ్వరరావు,కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

# భక్తులకు ఉచితంగా మొక్కల పంపిణీ

ప్రజాభూమి,కడియం (తూర్పు గోదావరి)

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన దుర్గమ్మ తల్లి ని దర్శించుకున్న భక్తులకు టీవీసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలురకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. కడియం మండలం బుర్రిలంక కు చెందిన ఈశ్వరా నర్సరీ అధినేత, టివిసి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తాడాల విష్ణు చక్రవర్తి సమకూర్చిన మొక్కలు తన కుటుంబ సభ్యులు విజయవాడ వెళ్లి స్వయంగా పంపిణీ చేశారు. వివిధ పూజలు, వ్రతాలు, నోములకు ఉపయోగపడే కదంబ, తులసి, మారేడు, నేరేడు, ఉసిరి, జమ్మి వంటి వివిధ రకాల వేల మొక్కలను ఉచితంగా పంపిణీ చేసిన టివిసి ట్రస్ట్ చక్రవర్తి కుటుంబ సభ్యులను ఆలయ ఇఓ, డిప్యూటీ కలెక్టర్ కెఎస్.రామారావు, ఈఈ కెవిఎస్ఆర్ మూర్తి, రమాదేవి, డిప్యూటీ ఇఇ రవీంద్ర, ఎఇ రామకృష్ణ, భానుచందర్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభినందించారు.




# హత్యా రాజకీయాలు, చెట్లు నరికే సంస్కృతి పెద్దారెడ్డికే చెల్లు

## టీడీపీ ఎస్సి సెల్ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి మల్లికార్జున

ప్రజాభూమి, తాడిపత్రి



హత్యా రాజకీయాలు, చీని చెట్లు నరికే సంస్కృతి మాజీ శాసనస్యుడు కేతిరెడ్డి పెద్దారెడ్డికే చెల్లుయని టీడీపీ ఎస్సి సెల్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి మల్లిఖార్జున విరుచుకు పడ్డారు. జేసీ ప్రభాకర్ రెడ్డి నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కొత్తపల్లి మల్లికార్జున మాట్లాడుతూమునిసిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి 1952లో జన్మించారని ,అప్పటి నుంచి పోలీసుల సహకారంతోనే బతుకుతున్నాడు లేకానీ, 2019లో పోలీస్ వ్యవస్థను భ్రష్టు పట్టించింది మీరేకదా అందుకే వణికి చస్తున్నావన్నారు. పోలీసులు సమక్షంలో దాడి అంటున్నావ్, ఒక్కటైనా నీవు నిరూపించగలవాంటు ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు కష్టపడి, నష్టపోయినా ఓపికగానే ఉన్నాం, మాకు అందరితో పని లేదు కొంత మందితోనే పని ఉందని, జనవరి తరువాత వారిని వదిలిపెట్టేది లేదన్నారు.

అప్పట్లో టీడీపీ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రవీంద్ర రెడ్డిని ఐదు సంవత్సరాలు ఊరిలోకి రాకుండా అడ్డుకున్నావు, అప్పుడు ఏమయ్యిందన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి 2019 నుంచి ఎక్కడకి పోలేదని, సింహం లాగా ఊరిలోనే ఉన్నాడని, నీవు చేత కాని మాటలు మాట్లాడుతున్నావన్నారు. నువ్వా లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడేది, జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిలోకి ఎలా పోయావంటూ ప్రశ్నించారు. అది కూడా ఆయన లేనిది చూసి, ఆ రోజు ఇదే పోలీసుల దయా దాక్షిణ్యాలతో నువ్వు ఇంటి మీదకు వచ్చినావన్నారు.


ప్రైవేట్ సైన్యం అంటున్నావ్, ఏ రోజు నువ్వు ఎమ్ఎల్ఏ అయ్యావో ఆ రోజే తాడిపత్రిలో ప్రైవేట్ సైన్యం మొదలయ్యిందన్నారు. ఆ రోజు పోలీస్ డ్రెస్ వేసుకున్న వారు ఆరోజు మీకు ప్రైవేట్ సైన్యంగా పనిచేశారన్నారు. మాకు మేము ప్రైవేట్ సైన్యం పెట్టుకున్నమన్నారు.

వికలాంగుడు దాసరి కిరణ్ ని ఎత్తుకొని వెళ్ళి కొంతమంది నీ చెమ్చా గాళ్ళు కొట్టినప్పుడు ఏమయ్యింది, ఆ రోజు నీ కొడుకు సాయి కాదా ఎత్తుకొని రమ్మని చెప్పినాడంటూ తీసుకెళ్ళిందన్నారు. ఆఖరికి ఇంటికి ఆడపిల్లలైన వాలంటీర్ లని పిలిచి కొట్టినారు కదా, మీకు సిగ్గు లేదాన్నారు.అక్రమ కేసులు అంటున్నావు నీవు హుండీ డబ్బులు దొబ్బేసిన కొడవండ్ల పల్లి అమ్మవారి గుడిలో ప్రమాణం చేస్తావంటూ ప్రశ్నించారు. ప్రభోదానంద స్వామితో అక్రమ కేసులు పెట్టించలేదని,తిమ్మంపల్లిలో నువ్వు వసూళ్లు చేసి నొక్కేసి కట్టిన ఆంజనేయస్వామి గుడిలో ప్రమాణం చేస్తావా, నువ్వు సారా ప్యాకెట్లు అమ్మలేదని, తిమ్మంపల్లిలో నువ్వు వసూళ్లు చేసి నొక్కేసి కట్టిన బాబా గుడి మీద ప్రమాణం చేసి చెప్తావంటూ ప్రశ్నించారు. నువ్వు అక్రమంగా ఇసుక తొలలేదా, మీ అన్న హత్య గురించి మాట్లాడుతున్నావే మరి నువ్వేందుకు కాంప్రమైజ్ అయ్యావు, నువ్వు హత్యలు చేయలేదా, ఇళ్లమీద పడి దొమ్మీలు చేయలేదా, చీని చెట్లు నరకలేదా, ఎన్ని చేయలేదంటూ ఆరోపించారు. మీరు అప్పట్లో లాయర్ అశ్వర్థప్ప పుణ్యాన కేసులు కాంప్రమైజ్ అయ్యి ఇన్ని కథలు పడుతున్నావని, లేకుంటే కడప సెంట్రల్ జైల్లో చిప్పకూడు తినేవాడివన్నారు. నీవు జిల్లా ఎస్పీ జగదీష్‌మీద నమ్మకం లేదంటున్నావని, ఎస్పీ సత్యఏసు బాబుని నమ్ముతావా, ఎస్పీ పక్కీరప్పని నమ్ముతావా, పోనీ డిఐజి అమ్మిరెడ్డి, మీ డీఎస్పీ చైతన్యని ఐతే బాగా నమ్ముతావు కదా,చెప్పు ఎవరు కావాలో ఎవరిని నమ్ముతావో చెప్పు, జేసీ ప్రభాకర్ రెడ్డి అనుకుంటే అదే డీఎస్పీ చైతన్యతో నీ మక్కీలు విరగొట్టించి బొక్కలో వేయిస్తాడన్నారు. ఎమ్ఎల్ఏ గా ఉండి మీ నాన్న విగ్రహాన్ని కూడా సరిగ్గా ఏర్పాటు చేసుకోలేక పోయావు కదా అన్నారు. 2019లో ప్రభోదానంద అక్రమ కేసులు 208 నంబర్ తో మొదలుపెట్టావు, ఇప్పుడు అదే 208 తో నీ మొదలయ్యింది. సంవత్సరం మాత్రమే మారిందన్నారు.

# గ్రామాభివృద్ధికి వాతావరణ మార్పులను తట్టుకోగలిగే వ్యవసాయం

## -ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో ముగిసిన రెండు రోజుల సదస్సు

ప్రజాభూమి, అనంతపురము




కరువు జిల్లా అనంతపురం లాంటి ప్రాంతంలో మారిన వాతావరణానికి అనుగుణంగా పంటల సరళీలో మార్పులు చేయాల్సిన అవసరముందని, ఇక్కడి వాతావరణానికి తగ్గట్టు ఏ రకమైన మార్పులు చేపట్టాలన్నది స్వచ్ఛంద సంస్థలు, శాస్త్రవేత్తలు అందరూ కలసి క్షేత్ర స్థాయిలో మరింతగా పరిశీలించాల్సిన అవసరముందని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.

వాతావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా గ్రామాభివృద్ధిలో ఎలాంటి మార్పులు చేపట్టాలన్న దానిపై ఎఎఫ్ ఎకాలజీ కేంద్రం ఆధ్వర్యంలో ఎఎఫ్ ఎకాలజీ సెంటర్లో జరిగిన రెండు రోజుల సదస్సు ముగిసింది. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ రంగ నాపుణులు, వాతావరణ శాఖ శాస్త్రవేత్తలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ముగింపు రోజున నేషనల్ ఇన్నోవేషన్స్ ఇన్ క్లైమెట్ రిలిజెంట్ అగ్రికల్చర్ ప్రన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ఎం. ప్రభాకర్ పాల్గొని ప్రసంగించారు. వాతావరణంలో వస్తున్న మార్పుల గురించి ఆయన వివరించారు. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో చూసినప్పుడు గడిచిన వందేళ్ల వర్షపాతం గణాంకాలున్నాయన్నారు. దీనిని అధ్యయనం చేస్తే తెలిసిన విషయం ఏమిటంటే.. ఈ జిల్లాలో వర్షపాతం తగ్గలేదుకాని, వర్షపాతం నమోదయ్యే రోజులు తగ్గాయని వివరించారు. మారిన ఈ వాతావరణానికి అనుగుణంగా పంటల సరళీలో మార్పులు చేయాల్సిన అవసరముందని వివరించారు. ఈ వాతావరణానికి తగ్గట్టు ఏ రకమైన మార్పులు చేపట్టాలన్నది స్వచ్ఛంద సంస్థలు, శాస్త్రవేత్తలు అందరూ కలసి క్షేత్ర స్థాయిలో మరింతగా పరిశీలించాల్సిన అవసరముందని సూచించారు. వాసన్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ అడుసుపల్లి రవీంద్ర మాట్లాడుతూ , మారుతున్న వాతావణానికి అనుగుణంగా వ్యవసాయ పద్దతుల్లోనూ, భూ వినియోగంలోనూ, ఉత్పత్తి వ్యవస్థల వినియోగంలోనూ మార్పులు చేపట్టాల్సిన అవసరముందని సూచించారు. వర్షాభావ ప్రాంతమైన అనంతపురం జిల్లాలో ఎఎఫ్ ఎకాలజీ చేపడుతున్న ఇటువంటి కార్యక్రమాల ఆవశ్యకత గురించి ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు సాంకేతిక సలహదారు ఎన్‌హెచ్.రవీంద్రనాథ్ ఐదేళ్ల కాల వ్యవధిలో చేపట్టే ఈ ప్రాజెక్టు అమల్లో ఏద్కెనా మంచి జరుగుతుందన్నది ప్రయోగాత్మకంగానూ అర్థమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మరత్వాడా కృషి విద్యాపీఠ్ మాజీ వైస్ ఛాన్సలరు బండి వెంకటేశ్వర్లు, ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ డీన్ టి.ఎలమందారెడ్డి, స్టడీ రీ ఫార్మ హెడ్ గీతాంజలి రాజమణి, ఎఫ్ఈఎస్ రాష్ట్ర ఇంచార్జీ బక్తర్‌వలి , ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 155 మద్యం షాపులకు 3,135 దరఖాస్తులు

ప్రజాభూమి,కాకినాడ




కాకినాడ జిల్లాలో ఉన్న 155 మద్యం దుకాణాలకు 3,135 దరఖాస్తులు వచ్చాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎం.కృష్ణకుమారి తెలిపారు. ఈనెల 11వ తేదీ వరకు గడువు పెంచిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల వరకూ దరఖాస్తుల స్వీకరించినట్టు తెలిపారు. జిల్లాలో 7 ఎక్సైజ్ స్టేషన్లలో ఈ దరఖాస్తులను స్వీకరించామన్నారు. ఈ నెల 14న మద్యం దుకాణాలకు ఉదయం 8 గంటలకు కాకినాడ కలెక్టరేట్లో ఉన్న వివేకానంద హాలులో డ్రా పద్ధతిలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా తీస్తారని తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులందరూ ఆరోజు ఉదయం 7 గంటలకు చేరుకోవాలని ఆమె సూచించారు. వారి వెంట ఎంట్రీ పాస్‌తో పాటు ఓటు గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌పోర్ట్, బ్యాంకు పాస్‌బుక్, లేదా ఆధార్ కార్డు, ఏదైనా ప్రభుత్వ వ్యక్తిగత గుర్తింపు కార్డుతో పాటు హాజరు కావలసిందిగా సూచించారు. ఎంట్రీ పాస్‌ను పరిశీలించిన తర్వాతనే లోపలికి అనుమతి ఇస్తారన్నారు. వచ్చిన దరఖాస్తులు ఇలా%ౌ%కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 36 షాపులకు 660 దరఖాస్తులు, కాకినాడ రూరల్ పరిధిలో 12 షాపులకు 38, పెద్దాపురం మండలంలో 5 షాపులకు 88, సామర్లకోట మున్సిపాలిటీలో 5 షాపులకు 127, సామర్లకోట మండలంలో 5 షాపులకు105, పిఠాపురం మున్సిపాలిటీ పరిధిలోని 5 షాపులకు 117, పిఠాపురం మండలంలో 4 షాపులకు 44, గొల్లప్రోలు నగర పంచాయతీలో 2 షాపులకు 55, గొల్లప్రోలు మండలం 3 షాపులకి 53, యు.కొత్తపల్లి మండలంలో 5 షాపులకు 63, తాళ్లరేవు మండలంలో 6 షాపులకి 116, కరప మండలంలో 6 షాపులకు 181, కాజులూరు మండలంలో 5 షాపులకి 129, పెద్దాపురం మున్సిపాలిటీలో 6 షాపులకి 114, పెద్దాపురం మండలంలో 5 షాపులకి 71, జగ్గంపేట మండలంలో 5 షాపులకి 158, గండేపల్లి మండలంలో 3 షాపులకి 52, ప్రత్తిపాడు మండలంలో 3 షాపులకి 112, కిర్లంపూడి మండలంలో 2 షాపులకి 50, శంఖవరం మండలంలో 4 షాపులకి 95, ఏలేశ్వరం నగర పంచాయతీలో 3 షాపులకి 45, ఏలేశ్వరం మండలంలో 3 షాపులకి 43, తుని మున్సిపాలిటీలో 8 షాపులకి 96, తుని మండలంలో 6 షాపులకు 67, తొండంగి మండలంలో 4 షాపులకు 82, కోటనందూరు మండలంలో 2 షాపులకి 47, రౌతులపూడి మండలంలో 2 షాపులకు 57 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# కొనసాగిన ఎల్ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాభూమి పిఠాపురం



ఎల్ఐసి ఈ నెల 1 తేదీ నుంచి అమలులోకి తెచ్చిన పాలసీల విధి విధానాలు ఏజెంట్ల మనుగడను దెబ్బతీసే విధంగా ఉండడంతో దేశవ్యాప్తంగా ఉన్న ఏజెంట్లు చేపట్టిన నిరసనలు శుక్రవారం ఐరో రోజుకు చేరుకునానయి. స్థానిక ఎల్ఐసి కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు లోకారెడ్డి రామకృష్ణ, కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులో ఉన్న లక్ష పాలసీని రద్దు చేయడం అన్యాయమన్నారు. తగ్గించిన కమీషన్‌ను తిరిగి యథావిధిగా కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ట్రెజరర్ కె.రాంబాబు, యు.రామచంద్రరావు, బివిస్.ప్రకాశరావు, ఎన్.నాగరాజు, ఎవి.రావు, పి.రాజుబాబు, సిహెచ్.చిన్న, సిహెచ్.ప్రసాదరావు పాల్గొన్నారు.

# లింగ ఆధారిత వివక్షను వ్యతిరేకిద్దాం

ప్రజాభూమి,కాకినాడ





అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లింగ ఆధారిత వివక్షణ వ్యతిరేకించాలని పలువురు ప్రతిన బూనారు. తాళ్లరేవు బీమాబాయి మహిళా మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ లింగ ఆధారిత వివక్షను వ్యతిరేకిద్దామని పిలుపునిచ్చారు. ఐక్యరాజ్యసమితి సాధారణ అసెంబ్లీ 2011 డిసెంబర్ 19న ఏటా అంతర్జాతీయ బాలికల దినోత్సవంగా అక్టోబరు 11న నిర్వహించాలని తీర్మానాన్ని ఆమోదించిందని భీమాబాయి మహిళా మండలి అధినేత వి.నందివర్ధన అన్నారు. బాలికలకు మెరుగైన ఆరోగ్య సేవలు, విద్యలో సమాన అవకాశాలు, లింగ ఆధారిత వివక్ష లేకుండా చేయడం, బాలికలపై హింస లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా అందరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి బాలికల హక్కులకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీమాబాయి మహిళా మండలి ప్రోగ్రాం డాక్యుమెంటేషన్ కో ఆర్డినేటర్ పిఎస్ఆర్ కనకాంబరం, ఉమెన్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఝాన్సీ, జి.చంద్రకళ, మండల లెవెల్ ఇంప్లిమెంటర్లు డి.అర్జున్‌రావు, కె.శివ శంకర్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు వి.అనితకుమారి, డి.లోవకుమారి, ఎం.నూకలక్ష్మి, వి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రజాభూమి



చిత్రం




# 700 మంది డ్యాన్సర్లతో పాట

దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లో కూడా సత్తా చాటుతున్నది కన్నడ సోయగం రష్మిక మందన్న. 'పుష్ప' 'యానిమల్' చిత్రాలతో ఆమె హిందీ బెల్ట్‌లో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ప్రస్తుతం రష్మిక మందన్న చారిత్రక చిత్రం 'ఛావా'లో నటిస్తున్నది. విక్కీ కౌశల్ కథానాయకుడు. ఛత్రపతి శివాజీ తనయుడు శంభాజీ జీవిత కథ ఆధారంగా, ఆయన మొఘల్స్‌పై చేసిన అసామాన పోరాటం నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. లక్ష్మణ్ ఊటేకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని భారీ వ్యయంతో రూపొందిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలోని ఓ పాటను 700 మంది డ్యాన్సర్లతో తెరకెక్కించబోతున్నారని తెలిసింది. శంభాజీ మహారాజ్ పట్టాభిషిక్తుడయ్యే సందర్భంలో వచ్చే ఈ పాట కోసం సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారట. 16వ శతాబ్దం నాటి సంగీత వాయిద్యాలతో మరాఠీ జానపద శైలిలో ఏ.ఆర్.రెహమన్ ట్యూన్ సిద్ధం చేశారని తెలిసింది. మహారాష్ట్రలోని రాయ్‌ఘడ్ కోటలో ఈ పాటను చిత్రీకరించబోతున్నారు. 700 మంది డ్యాన్సర్లు, 1000 మందికిపైగా జూనియర్ ఆర్టిస్టులతో ఈ పాటను కన్నులపండువగా తీర్చిదిద్దబోతున్నామని దర్శకుడు లక్ష్మణ్ ఊటేకర్ చెప్పారు. ఇందులో కథానాయిక రష్మిక మందన్న నృత్యాలు ప్రధానాకర్షణగా నిలుస్తాయని అన్నారు. శివాజీ సావంత్ రాసిన 'ఛావా' నవల ఆధారంగా అదే పేరుతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. డిసెంబర్ 6న ప్రేక్షకుల ముందుకురానుంది.



# రొమాంటిక్ హీరోగా..?

బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ తెరంగేట్రానికి రంగం సిద్ధమైన విషయం తెలిసిందే. ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ తొలి చిత్రం తెరకెక్కనుంది. అయితే.. ఇది ఏ తరహా సినిమా అనేది అభిమానుల్లో నెలకొని ఉన్న ప్రశ్న. సాధారణంగా నందమూరి అభిమానులు మాస్ సినిమాలనే ఎక్కువగా ఇష్టపడతారు. మరి మోక్షజ్ఞని ప్రశాంత్‌వర్మ మాస్ అవతార్‌లోనే ప్రజెంట్ చేస్తున్నాడా?.. అంటే.. ఫిల్మ్ వర్గాలు కాదనే చెబుతున్నాయి. ఈ సినిమాలో మోస్ట్ రొమాంటిక్‌గా మోక్షజ్ఞని చూపించబోతున్నారట ప్రశాంత్‌వర్మ. అందుకు తగ్గట్టుగా రొమాంటిక్ లవ్‌స్టోరీనే ఆయన ఎంచుకున్నారట. ఈ సినిమాలోని ఓ ప్రత్యేక పాత్రలో బాలకృష్ణగానీ, కల్యాణ్‌రామ్‌గానీ నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందులో హీరోయిన్‌గా ముందు శ్రీలీల పేరు వినిపించింది. కానీ.. దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఆలోచన మాత్రం వేరేలా ఉందట. కచ్చితంగా హిట్ కొట్టాలనే తలంపుతో.. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్‌కి ఎక్కువ సమయం తీసుకుంటున్నారు ప్రశాంత్‌వర్మ. దసరా రోజున ఈ సినిమా షూటింగ్ లాంఛనంగా ప్రారంభమయ్యే అవకాశం ఉంది. రెగ్యులర్ షూటింగ్‌కి మాత్రం టైమ్ పట్టేలా ఉందని సమాచారం.



# అరుదైన గౌరవం

'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాతో ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నారు హీరో రామ్‌చరణ్. త్వరలో ఆయనకు మరో గొప్ప గౌరవం కూడా దక్కబోతున్నది. సింగపూర్‌లోని ప్రతిష్టాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియం వారు రామ్‌చరణ్ మైనపు బొమ్మను ఏర్పాటు చేయబోతున్నారు. చరణ్‌తోపాటు ఆయన పెంపుడు శునకం రైమీ కూడా ఈ విగ్రహంలో భాగం కావటం విశేషం. దీనికి సంబంధించిన ఫొటోషూట్ ఇప్పటికే పూర్తయింది. త్వరలోనే ఈ విగ్రహాన్ని రూపొందించి, ఆవిష్కరిస్తామని ఐఫా వేదికగా టూస్సాడ్స్ టీమ్ ప్రకటించింది. టూస్సాడ్స్ కుటుంబంలో తానూ భాగం కావడం గౌరవంగా భావిస్తున్నానని రామ్‌చరణ్ అన్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నది. స్టార్ హీరోల మైనపు బొమ్మలను ఇతర దేశాల మ్యూజియమ్స్‌లో ఏర్పాటు చేయడం తరచుగా జరుగుతున్న విషయమే. బాలీవుడ్‌లో అమితాబ్ దగ్గర్నుంచి ఖాన్స్ త్రయం, హృతిక్ రోషన్.. ఇలా చాలామంది మైనపు బొమ్మలను ఇతర దేశాల మ్యూజియమ్స్‌లో ఏర్పాటు చేశారు. తెలుగు హీరోల్లో ఆ గౌరవాన్ని దక్కించుకున్న హీరోల్లో మహేశ్‌బాబు, ప్రభాస్, అల్లు అర్జున్ ఉన్నారు. ఇప్పుడు వారి సరసన రామ్‌చరణ్ కూడా చేరబోతున్నారు.

# 'మా' సభ్యులకు ఫ్రీ హెల్త్ చెకప్

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను ఆదివారం నిర్వహించారు. 'మా' ఆధ్వర్యంలో జీవీకే హెల్త్ హబ్ ద్వారా ఈ హెల్త్ క్యాంప్ జరిగింది. ఈ క్యాంప్‌లో 'మా' సభ్యులంతా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు మాట్లాడుతూ 'డా.శాస్త్రిగారికి, జీవీకే హెల్త్ హబ్‌కు 'మా' తరపున కృతజ్ఞతలు. వేల ఖర్చుతో కూడుకున్న హెల్త్ చెకప్‌ను ఉచితంగా అందించడం సామాన్యమైన విషయం కాదు. ఉదయం 7గంటల నుంచి ఎంతో ఓర్పుతో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. వీరి సేవాకార్యక్రమాలు ఇకపై కూడా ఇలాగే సాగాలని ఆశిస్తున్నా' అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాదల రవి, శివబాలాజీ, డా.శాస్త్రి కూడా మాట్లాడారు.





# బహిర్భూమికి ఓ చరిత్ర ఉంది


నోయల్, రిషిత నెల్లూరు జంటగా నటిస్తున్న చిత్రం 'బహిర్భూమి'. రాంప్రసాద్ కొండూరు దర్శకుడు. మచ్చ వేణుగోపాల్ నిర్మాత. అక్టోబర్ 4న సినిమా విడుదల కానుంది. హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. మంచి టీమ్‌తో అందరికీ నచ్చేలా తీసిన సినిమా ఇదని హీరో నోయల్ చెప్పారు. ' 'బహిర్భూమి' పేరుకు ఓ చరిత్ర ఉంది. అప్పట్లో బహిర్భూమి కోసం రెండు ఊళ్ల మధ్య గొడవలు జరిగేవి. ఈ పేరెందుకు పెట్టామో మూవీ చూస్తే తెలుస్తుంది.' అని దర్శకుడు అన్నారు. ఈ సినిమా నిర్మించినందుకు గర్వంగా ఉందని, అక్టోబర్ 4న సినిమాను విడుదల చేస్తున్నామని, త్వరలో ఇతర భాషల్లో కూడా విడుదల చేస్తామని నిర్మాత తెలిపారు.

# అందరూ చూడాల్సిన సినిమా

**తెలంగాణ నేపథ్య** కుటుంబకథాచిత్రం 'లగ్గం'. సాయి రోనక్, ప్రగ్యా నగ్రా, రాజేంద్రప్రసాద్, రోహిణి ప్రధాన పాత్రధారులు. రమేశ్ చెప్పాల రచన, దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి వేణుగోపాల్‌రెడ్డి నిర్మాత. అక్టోబర్ 25న ఏషియన్ సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఆదివారం రిలీజ్ డేట్ పోస్టర్‌ని హీరో సుధీర్‌బాబు విడుదల చేసి, టీమ్‌కి శుభాకాంక్షలు అందించారు. కుటుంబం అంతా కలిసి చూడాల్సిన చిత్రమిదని రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆడపిల్ల తండ్రులు కూతుళ్లకి పెళ్లి చేసే ముందు ఈ చిత్రం చూడాలని ఎల్బీ శ్రీరామ్ తెలిపారు.



# తెలుగులో అలియా 'జిగ్రా'



యాక్షన్ ప్యాక్ట్ రోల్‌లో అలియాభట్ నటించిన బాలీవుడ్ చిత్రం 'జిగ్రా'. ఆపదలో ఉన్న తమ్ముడి కోసం అక్క చేసే పోరాటమే ఇతివృత్తంగా రూపొందిన ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకుడు. కరణ్ జోహార్, అపూర్వ మెహతా, షాహీన్ భట్, సోమెన్ మిశ్రాలతో కలిసి అలియాభట్ నిర్మించిన ఈ పాన్ ఇండియా చిత్రం అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఏషియన్ సురేశ్ ఎంటర్టైన్మెంట్స్ ద్వారా రానా దగ్గుబాటి ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ని అగ్రహీరో రామ్ చరణ్ విడుదల చేశారు. 'జిగ్రా' తెలుగు ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ను అందించనున్నదని, అన్ని భాషల్లో సినిమాను విడుదల చేస్తామని, ఏషియన్ సురేశ్ సంస్థ ద్వారా రానా దగ్గుబాటి ఈ చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం ఆనందంగా ఉందని నిర్మాతల్లో ఒకరైన అపూర్వ మెహతా అన్నారు. రానా మాట్లాడుతూ ' 'జిగ్రా' కథలోని సోల్‌కి ఏ భాష వారైనా కనెక్ట్ అవుతారు. ఇది కేవలం యాక్షన్ సినిమానే కాదు. కుటుంబంలోని అనుబంధాలను తెలిపే సినిమా. అక్కా, తమ్ముళ్లుగా అలియా, వేదాంగ్ రైనా అద్భుతంగా నటించారు.' అని రానా చెప్పారు.

# చిన్న పాత్రల నుంచి స్టార్ హీరోయిన్ రేంజ్‌కి

స్టార్ స్టేటస్ సాధించిన అతికొద్ది మంది తెలుగు హీరోయిన్లలో రీతూవర్మ ఒకరు. ఎంతో శ్రమిస్తేగానీ ఆమె ఈ స్థాయికి రాలేదు. హీరోయిన్ ఫ్రెండ్స్‌లో ఒకరిగా ఆమె కనిపించిన సినిమాలు చాలా ఉన్నాయి. 'పెళ్లి చూపులు'తో హీరోయిన్ స్థాయికి చేరుకున్న రీతూ.. కనులు కనులను దోచాయంటే, వరుడు కావలెను, టక్ జగదీష్ చిత్రాలతో స్టార్ హీరోయిన్ రేంజ్‌కి ఎదిగింది. తెలుగు హీరోయిన్లలో ప్రామిసింగ్ యాక్టెస్‌గా పేరు సంపాదించుకుంది. తమిళంలోనూ క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్నది. ఇవే కాక హాట్‌స్టార్ కోసం ఓ వెబ్‌సిరీస్‌లో నటిస్తున్నది. ఇది తను చేస్తున్న తొలి సిరీస్. ఇదిలావుంటే.. 'స్వాగ్' సినిమాతో త్వరలో ఆమె ప్రేక్షకుల ముందుకు రానున్నది. ఇందులో వింధ్యామర వంశ మహారాణి రుక్మిణీదేవి పాత్రలో మెరవనున్నది రీతూ. ఈ సినిమాలో ఆమె పాత్ర హైలైట్‌గా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు.





# యువతరం మెచ్చే మిస్టర్ ఇడియట్

అగ్ర హీరో రవితేజ తమ్ముడి కుమారుడైన మాధవ్ హీరోగా పరిచయమౌతున్న చిత్రం 'మిస్టర్ ఇడియట్'. సిమ్రాన్‌శర్మ కథానాయిక. గౌరి రోణంకి దర్శకత్వంలో జె.జె.ఆర్.రవిచంద్ర చిత్రాన్ని నిర్మించారు. త్వరలో సినిమా విడుదల కానుంది. హైదరాబాద్‌లో ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. అతిథులుగా వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ, బెక్కెం వేణుగోపాల్ యూనిట్‌కి శుభాకాంక్షలందించారు. యూత్ మెచ్చేలా సినిమా తీశామని, అనూప్ రూబెన్స్ మ్యూజిక్ సినిమాకు హైలైట్ అని డైరెక్టర్ గౌరి తెలిపారు. నవంబర్‌లో సినిమాని రిలీజ్ చేస్తామని నిర్మాత చెప్పారు. ఇంకా హీరోహీరోయిన్లు మాట్లాడారు.

# స్పిరిట్ విలన్లుగా స్టార్ కపుల్స్?



ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో రాజాసాబ్, ఫౌజీ చిత్రీకరణ దశలో ఉంటే.. స్క్రిప్ట్ దశలో 'కల్కి' సెకండ్ పార్ట్ ఉంది.ఈ మూడు సినిమాలూ ఒకెత్తు అయితే.. సందీప్ రెడ్డి వంగా 'స్పిరిట్' ఒకెత్తు. ప్రస్తుతం 'స్పిరిట్' ప్రీప్రొడక్షన్ దశలో ఉంది. ప్రభాస్ సినిమాలన్నీ అభిమానులకు సమానమే.. 'స్పిరిట్' కాస్త ఎక్కువ సమానం అన్నట్టుగా ఉంది ప్రజెంట్ సిట్యువేషన్. సందీప్ రెడ్డి స్టైల్ హీరోగా ప్రభాస్‌ని ఎప్పుడెప్పుడు చూస్తామా అని ఆతృతగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. తాజాగా 'స్పిరిట్'కి సంబంధించిన ఓ ఆసక్తికరమైన అప్‌డేట్ వెలుగు చూసింది. ఇందులో విలన్స్‌గా స్టార్ కపుల్స్ సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్‌లను సందీప్‌రెడ్డి ఎంచుకున్నారట. సైఫ్, కరీనా ఇందులో క్రూయల్ వైఫ్ అండ్ హస్బెండ్‌గా కనిపిస్తారట. ఇటీవలే ఈ జంటను కలిసి కథను, కేరక్టర్లను వివరించారట సందీప్. వారికి ఈ పాత్రలు బాగా నచ్చాయని, చేయడానికి ఉత్సాహం చూపించారని బీటౌన్ సమాచారం. ఇక ఇందులో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ పాత్రతో పాటు మరో వైవిధ్యమైన పాత్రలో కూడా ప్రభాస్ కనిపించనున్నారని బాలీవుడ్ సమాచారం. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

# జిగ్రా కోసం ఎమోషనల్ పోస్ట్



బాలీవుడ్ మోస్ట్ వాంటెడ్ మూవీ అలియాభట్ 'జిగ్రా'. తమ్ముడికోసం అక్క చేసే పోరాటమే ప్రధాన ఇతివృత్తంగా రూపొందిన ఈ చిత్రానికి వాసన్ బాలా దర్శకుడు. ఇందులో అలియా తమ్ముడిగా వేదాంగ్ రైనా నటించాడు. నిజానికి ఈ సినిమా ఈ నెల 27న విడుదల కావాల్సింది. అయితే.. అదే రోజున ఎన్టీఆర్ 'దేవర' చిత్రం విడుదల కానుండటంతో 'జిగ్రా'ను రెండు వారాలకు పోస్ట్‌పోన్ చేశారు నిర్మాతలు. ఈ సినిమా అక్టోబర్ 11న విడుదల కానుంది. ఇదిలావుంటే.. ఈ సినిమా ట్రైలర్‌ను శ్రీదేవి చిన్నకుమార్తె ఖుషీకపూర్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పంచుకున్నది. హార్ట్ సింబల్‌తోపాటు ఎమోషనల్ ఫేస్ ఎమోజీలను కూడా ఆ పోస్ట్‌లో పొందుపరిచింది ఖుషి. ఇందులో అలియా తమ్ముడిగా కీలక పాత్ర పోషించిన నటుడు వేదాంగ్ రైనాతో ఖుషి ప్రేమలో ఉన్నట్టు గత కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. దాంతో ఖుషీ తాజా పోస్ట్ బీటౌన్‌లో చర్చనీయాంశంగా మారింది.



# యాడ్ కోసం ఐదు కోట్లు



దక్షిణాదిలో తిరుగులేని ఫాలోయింగ్‌తో అగ్ర కథానాయికగా కొనసాగుతున్నది నయనతార. ఆమెను అభిమానులు లేడీ సూపర్‌స్టార్ అని పిలుచుకుంటారు. సౌత్ ఇండస్ట్రీలోని అగ్ర హీరోలతో సమానంగా ఈ భామ స్టార్‌డమ్‌ను సంపాదించుకుంది. 'జవాన్' సినిమాతో నయనతార దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. ప్రస్తుతం ఆమె ఒక్కో సినిమాకు పది కోట్ల రెమ్యునరేషన్ డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. తాజాగా యాభై సెకన్ల నిడివి కలిగిన ఓ కమర్షియల్ యాడ్ కోసం నయనతార ఏకంగా ఐదు కోట్లు పారితోషికం అందుకోవడం సంచలనంగా మారింది. దక్షిణాది పరిశ్రమలో ఇదొక అరుదైన రికార్డని, ఇప్పటివరకు ఏ కథానాయిక కమర్షియల్ యాడ్ కోసం అంత భారీ మొత్తంలో రెమ్యునరేషన్‌ను పొందలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. డీటీహెచ్ సంస్థ టాటా స్కై కోసం రూపొందించిన యాడ్‌లో నయనతార నటించిందని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. ప్రస్తుతం నయనతార టెస్ట్, మన్నన్‌ఘట్టి 1960, డియర్ స్టూడెంట్, తని ఒరువన్-2 చిత్రాల్లో నటిస్తున్నది.

# విభిన్న కాన్సెప్ట్‌తో 'మిస్టర్ సెలబ్రిటీ'




ప్రముఖ రచయిత పరుచూరి వెంకటేశ్వరరావు మనవడు సుదర్శన్ పరుచూరి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'సెలబ్రిటీ'. చందిన రవికిషోర్ దర్శకుడు. ఆర్పీ సినిమాస్ పతాకంపై చిన్న రెడ్డయ్య, ఎన్.పాండురంగా రావు నిర్మాతలు. అక్టోబర్ 4న విడుదలకానుంది. గురువారం ఈ సినిమా రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి గోపాలకృష్ణ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. మంచి కాన్సెప్ట్‌తో రూపొందిన ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలని కోరారు. పరుచూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ 'రచయితలుగా ప్రేక్షకులు మమ్మల్ని నలభై ఏండ్లుగా ఆదరిస్తున్నారు. ఇప్పుడు హీరోగా పరిచయమవుతున్న మా మనవడిని కూడా ఆశీర్వదించాలని కోరుకుంటున్నా. నేటి యువత మెచ్చే కొత్త కథతో ఈ సినిమాను తెరకెక్కించారు' అని చెప్పారు. వరలక్ష్మీ శరత్‌కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: వినోద్ యాజమాన్య, రచన-దర్శకత్వం: చందిన రవికిషోర్.

# సముద్రతీరంలో యాక్షన్?



నందమూరి బాలకృష్ణ, కె.ఎస్.రవీంద్ర(బాబీ) కాంబినేషన్‌లో రూపొందుతోన్న 'ఎన్‌బీకే 109 సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 90శాతం పూర్తయినట్టు మేకర్స్ చెబుతున్నారు. సంక్రాంతికి సినిమాను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. సినిమాకు 'వీర మాస్' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. ఇదిలావుంటే.. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించిన కీలకమైన యాక్షన్ ఎపిసోడ్‌ని మేకర్స్ తెరకెక్కించారట. సముద్ర తీరంలో ఇసుక తిన్నెలపై హై ఓల్టేజ్ యాక్షన్‌తో ఈ ఫైట్‌ని రూపొందించారట. బాలయ్య గుర్రంపై వచ్చి విలన్ గ్యాంగ్‌పై విరుచుకుపడే ఈ ఫైట్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని విశ్వసనీయసమాచారం. ఊర్వశీ రౌతేలా, చాందినీ చౌదరి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంలో బాబీ డియోల్ విలన్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: తమన్, నిర్మాతలు: సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య, నిర్మాణం: సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చున్‌ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్.



# పవర్‌ఫుల్ 'పొట్టేల్'

యువచంద్రకృష్ణ, అనన్య నాగళ్ల లీడ్‌రోల్స్ చేస్తున్న చిత్రం 'పొట్టేల్'. పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈ విభిన్న కథా చిత్రానికి సాహిత్ మోత్కూరి దర్శకుడు. నిశాంక్‌రెడ్డి కుడితి, సురేశ్‌కుమార్ సడిగె నిర్మాతలు. అజయ్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అజయ్ పుట్టినరోజు సందర్భంగా ఆయన పాత్రని పరిచయం చేస్తూ ఓ పోస్టర్‌ని గురువారం మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో షర్టు, లుంగీ ధరించి, జీపుపై కూర్చొని పవర్‌ఫుల్ ఫెరోషియస్ అవతార్‌లో అజయ్ కనిపిస్తున్నారు. దసరా కానుకగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ చిత్రానికి కెమెరా: మోనిష్ భూపతిరాజు, సంగీతం: శేఖర్‌చంద్ర, నిర్మాణం: నిసా ఎంటర్టైన్మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్.

# రైతు పంట పొలాలను పరిశీలించిన అగ్రికల్చర్ సిబ్బంది

## పంట పొలాల్లో పురుగు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చిన సిబ్బంది




ప్రజా భూమి ఒంటిమిట్ట: సిద్ధవటం మండలం టక్కోలు రైతు సేవా కేంద్రం పరిధిలోని భాగ్య లక్ష్మి అనే మహిళ రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగుచేసిన ఏటీఎం( ఎనీ ట్రైన్ మనీ ) మోడల్ ను వ్యవసాయ శాఖ సిబ్బంది శుక్రవారం సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు శుక్రవారం మాట్లాడుతూ రైతులు ప్రతిరోజు పొలాలను గమనిస్తూ సస్య రక్షణ చర్యలు సకాలంలో తీసుకోవాలని ఆయన రైతులకు తెలియజేశారు చీని నిమ్మ చెట్లకు సిట్రస్, బట్టర్ ఫ్లై అనే పురుగు పంట పొలాల్లో నివారించుటకు క్లోరం ట్ర నిలిప్రోలు అనే పురుగు మందును లీటరు నీటిని,0,3 మిల్లీలీటర్ చొప్పున పిచికారి చేయాలని ఆయన అన్నారు అలాగే డ్రిప్ ఇరిగేషన్ కొరకు ప్రాథమిక తనిఖీ చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర వ్యవసాయ సహాయకులు ఆకుల వంశీ ఫణింద్ర, పకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీ పంలో వెలసిన అంకాలమ్మ తల్లిని ఎమ్మెల్సీ భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రసాదు, ఈవో రమణ లు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు సురేష్ బాబు, గోపీనాథ్ శర్మ పూర్ణకుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికా రు. ధనలక్ష్మి అలంకారంలో ఉన్న అంకాలమ్మ తల్లి ని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి దర్శించుకు ని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా ఉత్సవాలలో భాగం గా అంకాలమ్మ తల్లిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంవత్సరం సకాలం లో వర్షాలు కురిసే రైతులు పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అంకాలమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, గంగిరెడ్డి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బాలా త్రిపుర సుందరీదేవి అలంకారంతో దర్శనమిచ్చిన అమ్మవారు



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల పట్టణం లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శుక్రవారం శరన్నవ రాత్రుల్లో భాగంగా శ్రీ బాలా త్రిపుర సుందరిదేవి అలంకారం తో అమ్మవారు భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రుల్లో భాగంగా మధ్యాహ్నం చండీయాగం హెూమం విజయవంతంగా మరియు రాత్రి శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకారములో దర్శనం అవడం జరిగింది . ఈ కార్యక్రమనకు ప్రజలు విరివిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళా మండలి సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం పాల్గొనడం జరిగింది భక్తాదులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.


# ధనలక్ష్మి దేవి అలంకారంలో అంకాలమ్మ తల్లి




ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో వెలసిన శ్రీ అంకాలమ్మ దేవస్థానం ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు ధనలక్ష్మి దేవిఅలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ తిరుమల శెట్టి వెంకటప్రసాద్ , (బ్యాటరీ ప్రసాద్,)ఈవో రమణ ప్రధాన అర్చకులు రోళ్ల సురేష్ బాబు, చంద్రశేఖర్ కాశీభట్ల గోపీనాథ్ శర్మ ఆలయ సిబ్బందితోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# గజలక్ష్మి అలంకారంలో అమ్మవారు



ప్రజాభూమి పులివెందుల టౌన్

పులివెందుల పట్టణంలో వెలసిన అమ్మవారి శాలలో శుక్రవారం గజలక్ష్మి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఈ కార్య క్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొత్త రవికుమార్, కార్యదర్శి పట్టాభి రామయ్య,వాసవి క్లబ్ అధ్యక్షుడు సగల మహేంద్ర, ఆవోప అధ్యక్షుడు దినేష్,సంఘ నాయకులు కామిశెట్టి త్రివేణి కుమార్, మిట్ట కరుణాకర్ ,మిట్ట శ్రీహరి, మేడ హరి, కాంబోజి గంగాధర, మిట్ట రామ్మోహన్ రావు ,మేడ సాయిబాబా , మేడ హరిచంద్ర ప్రసాద్ ,సుబ్రహ్మణ్యం ,పెనుజూరు నాగభూషణం , వాసవి క్లబ్ జోనల్ చైర్ పర్సన్ నాగభూషణం, మేడా రమణయ్య ,వాసవి కాలనీ వినోద్, సోము, మహేష్ గుప్తా పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆత్మహత్య



ప్రజాభూమి పోరుమామిళ్ల: పోరుమామిళ్ల లోని రామ్ నగర్ చెందిన శంకవరం రమేష్ అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడుకుటుంబ కలహాలతొ పాటు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లుగా తెలుస్తోంది ఇతనికి వివాహమై రెండు సంవత్సరాలు, గత కొంత కాలంగా భార్యతో విభేదించి ఒంటరిగా జీవిస్తున్నాడు తండ్రి శ్రీరాములు తల్లి రామసుబ్బమ్మ 6 మంది అక్కలు ఉన్నారు. తండ్రి శ్రీరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సబ్ ఇన్స్పెక్టర్ కొండారెడ్డి పోస్టుమార్టం కొరకు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# దేవాలయాల పరిరక్షణ సనాతన ధర్మం యొక్క గొప్పతనం పై కార్యాచరణ రూపొందించాలి

## ధార్మిక సంఘం పరిరక్షణ సమితి సభ్యులు పోతన సాహితీ పీటీ ఒంటిమిట్ట పసుపులేటి శంకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

దేవాలయాల పరిరక్షణ భారతీయ సంస్కృతి సనాతర ధర్మము యొక్క గొప్పతనం భారతీయ సంస్కృతి ప్రభావం ఇక్కడున్న దేవాలయాలే కీలకం అని హిందూ ధార్మిక సంఘం పర్యవేక్షణ సమితి సభ్యులు పోతన సాహితి పీఠం పసుపులేటి శంకర్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాల పరిరక్షణ గురించి నేటి సమాజానికి మరింత వివరంగా తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు ప్రతి జిల్లా కేంద్రం దేవాలయాల అర్చకుల పాలన అధికారులు సిబ్బంది ధార్మిక భావాలు గల భక్తులకు సనాతన భారతీయ దేవాలయాల పరిరక్షణ కొరకు సమావేశాలు నిర్వహిస్తే బాగుంటుంది మంచి వక్తలచే ఈ ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం ఇలాంటి సమస్యల వలన భక్తుల మనోభావాలు గుర్తించడం దేవాలయాల అభివృద్ధికి సలహాలు సూచనలు పొందడం అర్చకులు సిబ్బంది సమన్వయ పరచడం అనేక విషయాలపై చర్చించడం సనాతన ధర్మం గొప్పతనం ప్రచారానికి అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవడం ఈ విషయంపై పరిశీలించి తగు చర్లపై కార్య రచన చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# అమ్మవారిశాలలో భక్తీ శ్రద్ధలతో చండీ హెూమం




ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లెలోని 119 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించే దసరా ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గాష్టమి పురస్కరించుకుని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి శ్రీ మహిషాసురమర్ధిని దేవిగా దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు. ఉదయం ఆలయంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రాలతో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, నైవేద్యం, మంత్రపుష్పం, మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామని తెలిపారు. అనంతరం అమ్మవారిని గజామాల, తోమాలలతో అలంకరించి అమ్మవారి ఎదుట ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి శిష్యులు వినోద్ శర్మ, కౌశిక్ శర్మ,నందకిషోర్ శర్మ, పరమేష్ శర్మ, విమల్ శర్మ నేతృత్వంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర దంపతులతో చండీహెూమం నిర్వహించామని తెలిపారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 15 అడుగుల ఎత్తు మణిద్వీప వర్ణన దృశ్య రూపం ఏర్పాటు చేశారని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకున్నారన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాల వినియోగం జరిగిందన్నారు.%జ%ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, ఆర్యవైశ్యమహిళా మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో దసరా సంబరాలు ప్రారంభం





ప్రజాభూమి, పులివెందుల

స్థానిక శిల్పారామం లో దసరా సంబరాలు శుక్ర వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పశ్చిమ రాయలసీమ పట్ట భద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి, బీజేపీ సాంస్కృతిక విభాగం కన్వీనర్ భాను ప్రకాష్ లు జ్యోతి ప్రజ్వలన చేసి, దుర్గామాత పూజ తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు రామ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ శిల్పా రామం పులివెందుల ప్రాంత ప్రజలకు ఆటవిడుపు గా ఎంతో ఆహ్లాదాన్ని అందిస్తోంది అని, శిల్పారా మం మరింత అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. దసరా సంబరాలు మొదటి రోజు మదనపల్లి కి చెందిన సూర్య డ్యాన్స్ అకాడమీ, సూర్య మాస్టర్ మరియు ఉషా జ్యోతి ఆధ్వర్యంలో జానపద మరియు శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులను అలరించిం ది. పాటకు తగ్గ అభినయం, హావభావాలతో ప్రేక్షకులను అలరించారు. ఏవో సుధాకర్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

**వై. యస్. ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో దసరా సంబరాలు ప్రారంభం**

స్థానిక .వై.యస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ లో దసరా సంబరాలు శుక్రవారం ఘనంగా ప్రారంభం అయ్యాయి. దసరా సంబరాలు మొదటి రోజు స్థానిక పులివెందులకు చెందిన యువరాజా డ్యాన్సింగ్ స్కూల్, యువకిషోర్ మాస్టర్ ఆధ్వర్యం లో కోలాటం, జానపద, సినీ పాటలకు నృత్యం ప్రేక్షకులను అలరించింది. చిన్నారుల నృత్యాలు సందర్శకులను అబ్బురపరిచాయి. ఏవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ విక్రాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా దివ్యాంగులకు దుస్తులు పంపిణీ



ప్రజాభూమి పులివెందుల

దివంగత వైయస్ రాజారెడ్డి హయాం నుండి, నాడు వైయస్సార్, నేడు జగనన్న, అవినాష్ రెడ్డి తది తర వైఎస్ కుటుంబసభ్యులు నిత్యం ప్రజాసేవలో అనాధలు, అభాగ్యులు, దివ్యాంగులకు చేయూత నిచ్చేందుకు అహర్నిశలు కృషిచేశారని, వారిబాట లో ఎంపీ కుమారుడు వైయస్ విక్రాంత్ రెడ్డి పయ నించి, ఆదేవుని చల్లనిదీవెనలతో ఆయురారోగ్యా లతో, మంచి విద్యాబుద్ధులు నేర్చి, తండ్రికి తగ్గ తనయుడిగా, జగనన్న స్ఫూర్తితో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా అందరికీ దశా, దిశానిర్దేశం చేసే మార్గదర్శకుడిగా సమాజసేవకుడిగా కీర్తి ప్రతిష్టలు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు వ్యవసా యమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప పేర్కొన్నారు.ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పుత్రుడు వైయస్ విక్రాంత్ రెడ్డి 12వ జన్మదినోత్సవా న్ని పురస్కరించుకుని ముద్దనూరురోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో ఏర్పాటు చేసిన ఒకకార్యక్రమంలో చిన్నప్ప, విశిష్ట అతిథిగా హాజరైన పౌరసరఫరాల కార్పొరేషన్ మాజీడైరెక్టర్ హాలు గంగాధర్ రెడ్డితో కలిసి, విక్రాంత్ జన్మదిన కేక్ కట్ చేసి దివ్యా%శీ%గులకు అందించారు. అనం తరం ఎంపీ అభిమానులు సమకూర్చిన దుస్తులను 30 మంది దివ్యాంగులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం చిన్నప్ప దివ్యాంగు లకు స్వీట్లు, పండ్లు అందించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కడప ఎంపీ వైయస్. అవి నాష్ రెడ్డి తన సొంత నిధులతో పులివెందుల నియోజకవర్గంలో నడవలేని దివ్యాంగులకు 100 మందికి పైగా కోటి రూపాయలు ఖర్చుపెట్టి మూడుచక్రాల స్కూటీలను అందించారని, జిల్లావ్యాప్తంగా అలి%శీ%కో క్యాంపులు నిర్వహించి దివ్యాంగులకు సహాయ పరికరాలు విస్తృతంగా పంపిణీ చేశారనిరాజకీయాలకతీతంగా దివ్యాంగు లందరికీ చేయూతనందించారని,ఆయన కుమారు డిని ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ మనసా వాచా కర్మణా మనస్ఫూర్తిగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, ఎంపీ వ్యక్తిగత కార్యదర్శి రమణారెడ్డి,హరి,కౌన్సిలర్ కోడి రమణ, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ సమీవుల్లా, యూత్ లీడర్ కనక, వికలాంగుల సంఘ నాయకు లు వెంకటసుబ్బయ్య,సునీల్, బషీర్ , వేణు , మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ



ప్రజాభూమి, పులివెందుల

జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్య కర్తలకు, ఎంపీ అవినాష్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా దుర్గా దేవి ఆశీస్సులు అందరికీ ఉండా లని, ఆయురారో గ్యాలతో, అష్టై శ్వర్యాలతో, సుఖ సంతో షాలతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎన్నికల సంఘానికి ఈవీఎంలపై మోజెందుకో!

**- అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలు వాడడం లేదు..**

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**



కడప ,ప్రజాభూమి

అనేక రాజకీయ పార్టీలు, నాయకులు, మేధావులు, మెజార్టీ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నప్పుడు ఎన్నికల సంఘానికి ఈవీఎంలపై అంత మోజెందుకో! అని కాంగ్రెస్ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలు వాడడం లేదని, పేపర్ బ్యాలెట్ వాడుతున్నట్లు వెల్లడించారు. కొన్ని దేశాలు ఈవీఎంలు వాడి, విరమించుకుని తిరిగి పేపర్ బ్యాలెట్ వాడుతు న్నాయన్నారు. బిజెపి అగ్రనేతలు అద్వానీ, సుబ్రమణ్యస్వామి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, వైకాపా అధ్యక్షుడు జగన్ తదితర నాయకులు ఏదోఒక సమయంలో ఈవీఎంలపై అనుమానం వ్యక్తం చేసివారే అన్నారు. భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో ఈవీఎంల స్థానంలో పేపర్ బ్యాలెట్ వాడేలా, లేక వీవీప్యాట్ స్లిప్పులు ఓటర్ చేతికి వచ్చి ఓటర్ బాక్స్ లో వేసేందుకు ఎన్నికల సంఘం కృషి చేయాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధే ధ్యేయంగా టిడిపి పాలన

**- టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి**



ప్రజాభూమి, వేంపల్లె

అభివృద్ధే ధ్యేయంగా టిడిపి ప్రభుత్వ పాలన కొనసాగుతోందని ఆ పార్టీ వేంపల్లె మండల కన్వీనర్ ఎస్.రామమునిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల కోసం రూ. 5 కోట్లు, డ్రైనేజీ వ్యవస్థ కోసం రూ.3 కోట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. అందులో వేంపల్లె మండలానికి సంబంధించి సిసి రోడ్ల కోసం రూ.75 లక్షలు, డ్రైనేజీ కోసం రూ.65 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గత వైకాపా పాలనలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపించారు. సంక్షేమ, అభివృద్ధి సిఎం చంద్రబాబుతోనే సాధ్యపడుతుందన్నారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధికి టిడిపి ఇంఛార్జి బీటెక్ రవి కృషి ఎనలేనిదన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం



ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మెయిన్ బజార్ అమ్మవారి శాలలో శరన్నవరాత్ులల్లో భాగంగా 9వ రోజు శుక్రవారం నాడు శ్రీ వాసవి దేవి కన్యకా పరమేశ్వరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా ఈ సందర్భంగా శ్రీవాసవి మాత అమ్మవారికి అర్చకులు ఏలేశ్వరం గురుస్వామి పంచామృతాలతో అభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన నవదీపమంగళ హారతులు పట్టు వస్త్రాలు బంగారు ఆభరణాలతో వివిధ రకాల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు కనులారా తిలకించి అమ్మవారిని దర్శించుకున్నారు ఆర్యవైశ్య సంఘం సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ధర్మకర్త సోమిశెట్టి మనోహర్ బాబు ఆర్యవైశ్య సంఘం సభ్యులు తుమ్మలపెంట శీను, పెండ్యాల కిరణ్, హరి, లోకేష్ గ్రామంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

### ఆలయ చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ,లేపాక్షి:



శిల్ప చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి వేడుకలు భక్తజన సందోహం మధ్యన ఘనంగా జరిగాయి. దసరా ఉత్సవాలు వీర భద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా జరిగాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దుర్గాష్టమిని పురస్కరించుకొని ఆలయంలో ఆయుధ పూజ కార్యక్రమాన్ని అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు నిర్వహించారు. అనంతరం వీరభద్ర స్వామి, దుర్గామాతలకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామి వాళ్లను చక్కగా తీర్చిదిద్దారు. దుర్గాదేవిని మహా చండీ అలంకారంలో అందంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి సురేంద్ర, తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప, ఎంపీటీసీ లలితమ్మ, ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, నాయకులు ఆనంద్ కుమార్, సిరివరం క్రిష్టప్ప, రామాంజనమ్మ, షేక్షావలి, చంద్రశేఖర్ గౌడ్, ఈడిగ రమేష్, బయన్నపల్లి రవి, సూర్య ప్రకాష్ ,బుల్లెట్ రవి దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, అలా వస్తు శాఖ సహాయకులు రాములతోపాటు అధిక సంఖ్యలో ఆంధ్ర కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి కన్వీనర్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రజా భూమి, లేపాక్షి:

శిల్పకళారామంగా పేరొం దిన లేపాక్షి వీరభ ద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గాష్టమిని పురస్కరి ంచుకొని లేపాక్షి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ జయప్ప ,ఎంపీటీసీ లలితమ్మల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం జయప్ప, లలితమ్మలతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రమానందన్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాలుగా జయప్ప దంపతులు దుర్గాష్టమి రోజున అన్నదాన కార్యక్రమం జరపడం ఆనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ నవరాత్రి ఉత్సవాల్లో కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, క్రిష్టప్ప, రామాంజనమ్మ, ఈడిగ రమేష్, చంద్రశేఖర్ గౌడ్, డైరీ శ్రీరామప్ప, బయన్నపల్లి రవి లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విలేకరులకు బహుమతులు అందజేసిన చైర్మన్ రమానందన్.



ప్రజా భూమి, లేపాక్షి

లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రామానందన్ నియోజకవర్గ పరిధిలోని విలేకరులందరికీ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ, దసరా ఉత్సవాల్లో భాగంగా ఎలాంటి ప్రతిఫలము ఆశించకుండా వార్తలు సేకరిస్తున్న విలేకరులకు బహుమతులు ఇవ్వడం తనకు ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి, ప్రజలకు అధికారులకు వారధిగా ఉంటున్న వార్త వ్యవస్థ సమాజానికి నాలుగవ స్తంభం లాంటిదన్నారు. జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలను ఎప్పటికీ అందిస్తానని పేర్కొన్నారు. ఇప్పటికే హిందూపురం ప్రెస్ క్లబ్ భవనాభివృద్ధికి తన వంతు సహకారమందించానన్నారు . అనంతరం లేపాక్షి, చిలమత్తూరు మండలాలతో పాటు హిందూపురం విలేకరులందరికీ బహుమతులను అందజేశారు.

## అవార్డు గ్రహీతను సన్మానించిన రమానందన్

ప్రజాభూమి, హిందూపురంటౌన్

ఇటీవల బొమ్మ రెడ్డి అవార్డును స్వీకరించిన జర్నలిస్ట్ షేక్ షబ్బీర్ ను శుక్రవారం లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూపురం నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు అండగా ఉంటానని తెలిపారు. లేపాక్షి ఆలయ చైర్మెన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. దసరా పండుగను పురస్కరించుకుని లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి ఆలయ ఆవరణంలో జర్నలిస్టులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. అంతకుముందు హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు జర్నలిస్టులతో కలిసి లేపాక్షి దుర్గా వీరభద్ర స్వామి దేవాలయంలో దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా పండుగ సందర్భంగా జర్నలిస్టులందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదే విధంగా ఇటీవల రాష్ట్ర స్థాయిలో బొమ్మరెడ్డి అవార్డును అందుకున్న పాత్రికేయులు షబ్బీర్ ను ప్రత్యేకంగా అభినందించి , సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ, హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజినేయులు, గోవర్ధన్, గంగరాజుతో పాటు నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకంగా మున్సిపల్ చైర్మన్ పదవి

-పట్టు నిలుపుకునేందుకు వైకాపా
-పాగా వేసేందుకు టిడిపి-ఎత్తులకు పైఎత్తులు
-క్యాంపులకు తరలించే యోజనలో ఇరు పార్టీలు

ప్రజాభూమి,హిందూపురం టౌన్





తెలుగుదేశం పార్టీకి పెట్టని కోటగా ఉంటున్న హిందూపురం నియోజకవర్గంలో మున్సిపల్ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు ఆ పార్టీ నేతలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. గత మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అప్పట్లో రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండడంతో ఆ పార్టీ అభ్యర్థే ఆ పదవిని అలంకరించారు. అయితే రాజకీయ పరిణామాలనే నేపథ్యంలో గత సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఆ పార్టీ సీనియర్ నేతలు తిరిగి చైర్మన్ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ ఖాతాలో వేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా హిందూపురం మున్సిపాలిటీలో 38 వార్డులకు గాను వైకాపా 30 వార్డుల్లో గెలు పొందగా ఆరింటిలో తెలుగుదేశం, చెరొక్క స్థానాల్లో బిజెపి, ఎంఐఎం పార్టీలు గెలుపొందాయి. దీంతో అప్పట్లో వైకాపాకు చెందిన ఇంద్రజ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. అయితే తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఏకంగా మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ తో పాటు దాదాపు పదిమంది వైకాపా కౌన్సిలర్లు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆరవ రెడ్డి కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్ ను మున్సిపల్ చైర్మన్ చేయాలని ఆ పార్టీ నేతలు నిర్ణయించి ఆ దిశగా చర్యలు చేపట్టారు.

తెలుగుదేశం పార్టీ తోపాటు వైకాపా కౌన్సిలర్లు టిడిపిలోకి చేరడం, ఎమ్మెల్యే ,ఎంపీ ఓటుతో సులువుగా స్థానాన్ని చేజిక్కించుకోవచ్చని టిడిపి భావించింది. దీంతో తెలుగుదేశం పార్టీలోకి చేరిన వెంటనే మున్సిపల్ చైర్ పర్సన్ ఇంద్రజతో రాజీనామా కూడా చేయించారు. ఇక అందరూ మున్సిపల్ చైర్మెన్ గా డిఈ రమేష్ కుమార్ ఎన్నిక కావడం లాంఛనప్రాయమే అను కున్నారు. అయితే తెలుగుదేశం పార్టీకి ఊహించని దెబ్బ పడింది. ఎమ్మెల్యే బాలకృష్ణ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న నలుగురు వైకాపా కౌన్సిలర్లు తిరిగి సొంతగూటికి వెళ్లిపోయారు. దీంతో కౌన్సిల్ తెలుగుదేశం బలం తగ్గింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ తీవ్రంగా స్పందించినట్లు సమాచారం. వైకాపా నుండి టిడిపిలోకి చేరిన కౌన్సిలర్లు ఒక్కసారిగా ఎలాంటి సమాచారం లేకుండా ఎందుకు తిరిగి వైకాపాలోకి చేరారు అన్న విషయమై తన వ్యక్తిగత సహాయకులతోపాటు సీనియర్ నాయకులతో ఎమ్మెల్యే చర్చించినట్లు సమాచారం. ఇదే విషయమై గత రెండు రోజుల క్రితం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. పార్టీని వీడిన వైకాపా కౌన్సిలర్ల స్థానంలో మరో నలుగురిని తెలుగు దేశంలోకి చేర్చుకోవడంతోపాటు కౌన్సిలర్ ఎవరూ చేజారి పోకుండా ఉండేలా క్యాంపుకు తరలించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపిక నేతృత్వంలో ఇటీవల తెలుగుదేశం నుండి వైకాపాలకు చేరిన కౌన్సిలర్లతోపాటు పలువురు సీనియర్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డిని కలిసి ఇక్కడ జరిగిన పరిణామాలను వివరించారు. దీంతో జగన్మోహన్ రెడ్డి పార్టీ పట్ల అంకితభావంతో ఉండటం, టిడిపిలోకి వెళ్లి మళ్లీ వైకాపాలోకి రావడం పట్ల కౌన్సిలర్లను అభినందించారు. ఎవరూ అధైర్యపడవద్దండి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

మున్సిపల్ చైర్మన్ స్థానం తెలుగుదేశం ఖాతాలో పడకుండా వైకాపా అభ్యర్థి చైర్మన్ స్థానాన్ని అలంకరించేలా అందరూ ఐకమత్యంతో ఉండాలని అధినేత సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో వైకాపా నేతలు సైతం తమ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ గాలానికి పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ క్యాంపుకు తరలించాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ చైర్మన్ పదవి రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో నేతలు ఆచితూచి వ్యవహరిస్తు న్నారు. ఎన్నికల కమిషన్ మున్సిపల్ చైర్మన్ స్థానానికి నోటిఫికేషన్ జారీ చేయడంలో ఆలస్యం కావడంతోనే తెలుగు దేశం పార్టీ ప్రస్తుతం ఈ ఇబ్బందులు పడాల్సి వస్తోందన్న అభిప్రాయాలను ఆ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా హిందూపురం మున్సిపల్ చైర్మన్ స్థానం రెండు పార్టీలకు ప్రతిష్టాత్మకం కావడంతో ఎవరు పట్టు సాధిస్తారో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేవరకు వేచి చూడాల్సిందే.

## జిల్లా ఎస్పీ జగదీష్ సహాయంతో తనను చంపేందుకు కుట్ర

### తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపణ

ప్రజాభూమి, తాడిపత్రి:



అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ సహాయంతో, తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తనను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని తాడిపత్రి మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. అనంతపురంలోని తన నివాసంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ అనంతపురం ఎస్పీ జగదీష్ సహకారంతో తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డికలిసి తనను అంతం అందించేందుకు కుట్ర పన్నుతున్నారేమోనని అనుమానంగా ఉందని తాడిపత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి పెద్దారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దసరా పండుగ అనంతరం తాడిపత్రికి వెళ్తానని స్పష్టం చేశారు. తాడిపత్రికి వెళ్లేందుకు పర్మిషన్ కోరితే ఇవ్వకపోగా, తిరిగి తన మీదనే మరో మూడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ నేతలు వైకాపా నాయకులు, కార్యకర్తలపై అనేక కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారని ఆరోపించారు. తాడిపత్రికి నేను వెళ్తాను అంటే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం అంటున్నారని, తన సొంత ఊరు లోకి తాను వెళ్తే లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం ఎందుకు వస్తుందని ఎస్పీని ప్రశ్నించినా, సరైన స మా ధా న ం లేదన్నారు. తాను మాజీ శాసనసభ్యుడని, ప్ర జా ప్ర తి నిధి య ని అయినటువంటి తనకే ఇలా ఉంటే సామాన్య నేతల పరిస్థితి ఎలా ఉందో దీన్ని చూస్తుంటేనే అర్థం అవుతుందన్నారు. ఎస్పీ జగదీష్ తన ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని, తాను ఎవరిని అడగాలో తమకు తెలియడం లేదన్నారు. క్రిందిస్థాయి అధికారులను అడిగితే పై స్థాయి అధికారులను అడగాలని చెబుతున్నారని, ఉన్నత స్థాయి అధకారులకు ఫోన్లు చేస్తే సమాధానం లేదన్నారు. మరెవరితోనైనా అడిగిస్తే మాపై అధికారులను అడగాలని చెబుతున్నారని, జిల్లా ఎస్పీ పైస్థాయి అధికారులు ఎవరూ స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆఖరికి ఆ దేవుడిని అడగాలేమో అనిపిస్తోందన్నారు. ఆ దేవుడు కనిపించడని, దేవుడు కనిపిస్తే వీళ్ళందర్నీ శిక్షించాలని వేడుకుంటానని కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి, జిల్లా పోలీసుల వలన తనకు ప్రాణహాని ఉందని. జిల్లా ఎస్పీ మీద తనకు నమ్మకం పోయిందన్నారు. తాడిపత్రిలో ఎన్నికల అనంతరం జరిగిన హింస పై అప్పట్లో సిట్ వేశారని, కానీ ఇంతవరకు తాడిపత్రి గొడవలపై సిట్ ఇంతవరకు చార్జిషీట్ వేయలేదన్నారు. తన మీద మళ్ళీ ఇప్పుడు కేసులు పెట్టి, తనను హత్య చేయించడానికి ప్రయత్నిస్తున్నారన్నారని ఆరోపించారు. సాక్షాత్తు జిల్లా ఎస్పీ జగదీష్ సహకారంతోనే జేసీ ప్రభాకర్ రెడ్డి కుట్రలు చేస్తున్నారన్నారు. ఎన్నికల పోలింగ్ నుంచి ఇప్పటిదాకా పలుసార్లు నన్ను చంపేందుకు జేసీ ప్రయత్నించారని ఆరోపించారు. తన అన్న కేతిరెడ్డి సూర్యప్రతాప్ రెడ్డిని 2006లో హత్య చేశారని, అదే పద్ధతిలో తనను హతమార్చేందుకు జేసీ కుట్రలు చేస్తున్నారన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి గూండాలకు ఎస్పీ జగదీష్ సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. తనపై ఇప్పటికే మూడు హత్యాయత్నం కేసులు నమోదు చేశారని, ఎన్నికల సమయంలో సిట్ విచారణ చేసిన ఘటనలపై మళ్లీ కేసులు ఎందుకు నమోదు చేశారో ఎస్పీ జగదీష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతోనే నన్ను తాడిపత్రికి ఎస్పీ జగదీష్ అనుమతించటం లేదన్నారు. నాకు నా కుటుంబ సభ్యులకు జేసీ ప్రభాకర్ రెడ్డి నుంచి ప్రాణహాని ఉందని, ఎస్పీ అనుమతితో తాడిపత్రి వెళ్లినా, తన ఇంటిపై దాడి జరిగిందని, అక్రమ కేసుల్లో ఇరికించి తనను వేధిస్తున్నారన్నారు. ఎస్పీ జగదీష్ సహకారంతోనే నన్ను చంపేందుకు జేసీ కుట్ర చేస్తున్నారని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆరోపించారు.

## లేపాక్షి శిల్ప, చిత్ర కళల ప్రచారాన్ని వేగవంతం చేద్దాం

### సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్.





ప్రజా భూమి, లేపాక్షి:

ప్రపంచ పర్యాటక చిత్ర పటంలో ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయంలోని శిల్ప, చిత్రకళలను మరింత ప్రచారం చేసి పర్యాటకులను అత్యధిక సంఖ్యలో లేపాక్షికి తరలివచ్చే విధంగా కృషి చేద్దామని సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పేర్కొన్నారు. లేపాక్షి వీరభద్రాలయ ప్రాంగణంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా సంబరాలు 2024 కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతన్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శిల్ప, చిత్ర కళలకు నిలయమైన లేపాక్షి వీరభద్రాలయ ప్రసస్తిని మరింత ప్రచారం చేసే బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. లేపాక్షి కి వచ్చే పర్యాటకులను లేపాక్షి నివాసులు సాదరంగా ఆహ్వానించి వారికి ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాల్సిన బాధ్యత కూడా మన పైనే ఉందన్నారు. లేపాక్షి కి వచ్చే ప్రతి పర్యాటకుడు మరో పదిమందికి లేపాక్షి ఆలయాన్ని గూర్చి చెప్పే విధంగా అతిథి మర్యాదలు చేయాలని పిలుపునిచ్చారు. లేపాక్షి ఆలయంలోని శిల్ప, చిత్రకళలు పర్యాటకులను ఆకర్షిస్తున్నాయన్నారు. అదేవిధంగా లేపాక్షిలో ప్రతి పర్వదినంలోనూ టూరిజం శాఖ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం హిందూపురం, పెనుగొండ పట్టణాలకు చెందిన కళాకారులు ప్రదర్శించిన సాంప్రదాయాలు నృత్యాలు అందరిని ఆశ్చర్యం లో ముంచెత్తాయి. హిందూపురం పట్టణానికి చెందిన లక్ష్మీ ప్రసన్న ప్రదర్శించిన సాంప్రదాయ సంగీతం అందరిని ఆనంద డోలికల్లో ఊగిసలాడాయి. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నిమ్మలకుంట తోలుబొమ్మల నిపుణులు ప్రదర్శించిన తోలుబొమ్మలాట అందరిని నవ్వుల్లో ముంచెత్తాయి. పర్యాటకశాఖ ప్రాచీన కళారూపాలపై మరింత ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అనేక మంది మేధావులు పేర్కొంటున్నారు.

## బాలిక అదృశ్యం పై కేసు నమోదు



ప్రజాభూమి,మడకశిర:

బాలిక ఆదృశ్యంపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు.రొళ్ల మండలం జి.జి.హట్టి గ్రామానికి చెందిన సునీత ( 19) అనే అమ్మాయి బుధవారం 12 గంటల సమయంలో తన పెద్దమ్మ ఇంటిలో బ్లౌజ్ కుట్టించు టకు వెళ్ళొస్తానని ఇంటిలో చెప్పి వెళ్లిందని కుటుంబీకులు పేర్కొన్నారు.ఇంతమట్టుకు తిరిగి ఇంటికి రాకపోంవాడ0తో చుట్టూ పక్కల, బంధువుల ఇండ్లల్లో వెతికినా జాడ తెలియక పోవడంతో అమ్మాయి కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు అమ్మాయి తల్లి సకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఏ.ఎస్ఐ బాలాజీ తెలిపారు.

## కాసులు కురిపిస్తున్న కనకాంబరాలు..!!!

-అమాంతంగా పెరిగిన పూల ధరలు
-బెంబేలెత్తిపోతున్న కొనుగోలుదారులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

దసరా పండుగ వేళ కనకాంబరాలు పూల రైతులకు కనక వర్షం కురిపిస్తున్నాయి. శుక్రవారం హిందూపురం పూల మార్కెట్ లో ఏకంగా ఒక కేజి పూలు రూ. 2వేల ధర పలికింది. దీంతో కనకంబరా పూల రైతులకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే బాటలోనే మల్లె పూల ధరలు సైతం ఏకంగా రూ.1000 దాటింది. ఎన్నడూ లేని విధంగా పూల ధరలు అమాంతంగా పెరగడంతో పూల కొనుగోలు కు వచ్చిన కొనుగోలుదారులు ధరలు చూసి బెంబేలెత్తిపోయారు. దసరా పండుగంటే నవరాత్రులతో కలిపి పది రోజులు పండుగ. ఈ పండుగ సందర్భంగా దుర్గామాత 9 రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తుంది. ఆలయాలకు వెళ్లేవారి సంఖ్య ఎక్కువగానే ఉంటుంది. ఆలయాలకు వెళ్లేవారు తప్పకుండా పూలు తీసుకొని వెళు తారు. హిందూపురం పూల మార్కెట్లో శరన్నవరాత్రి పండుగ సందర్భంగా పూలను కొనేందుకు మార్కెట్ కు వచ్చిన కొనగూలదారులు పూల ధరలను చూసి విస్తు పోతున్నారు. గత రెండు నెలలుగా కురిసిన వర్షాలకు కనకాంబరాల పూల దిగుబడి తగ్గి మార్కెట్ కు తక్కువగా వచ్చాయి. దీంతో ధర కిలో రూ.1500 నుంచి రూ.2 వేలకు పెరిగింది. మల్లెపూలు రూ.1000 నుంచి రూ.1200దాకా పలుకుతున్నాయి. బంతిపూలు కిలో రూ.80 నుంచి రూ.120 ఉండగా చామంతి రూ.200 నుంచి రూ.300 దాకా పలుకుతున్నాయి. ఈ ప్రాంతంలో చెండుపూలు సాగుచేసిన రైతులు అధికశాతం తెలంగాణ ప్రాంతానికి తరలిం చారు. బతుకమ్మ , నవరాత్రి సందర్భంగా హైదరాబాద్ ప్రాంతంలో పూలకు గిరాకీ ఉంటుందని రైతులు అక్కడికి ఎగుమతి చేశారు . గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ధరలు ఎక్కువ అయిన ప్పటికీ ప్రజల కూడా మంచి వ్యాపారం చేస్తున్నారని వ్యాపారస్తులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికి దసరా సందర్భంగా పూల రైతులకు మంచి ధరలు రావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677